# యెహోవాను కీర్తించుడి

Psalms(కీర్తనల గ్రంథము) 147:1

1. యెహోవాను స్తుతించుడి. మన దేవునికి
స్తోత్రగానము చేయుట మంచిది అది మనోహరము
స్తోత్రముచేయుట ఒప్పిదము.

# యెహోవాను కీర్తించుడి


1. అన్ని కాలంబుల ---------1
2. అదిగో అంజూర ---------- 39
3. అందరూ అంతటా ------- 68
4. అందరమూ చేరి-----------89
5. ఆరాధించెదము ---------- 10
6. ఆరాధించుటకు----------100
7. ఆత్మ స్వరూపి ------------ 21
8. ఆత్మ నియమము -------- 43
9. ఆత్మాస్వరూపియగు-------90
10. ఆశీర్వదించుము-----------88
11. ఇమ్మానుయేలు రక్తము---102
12. ఇశ్రాయేలు సైన్యము ---- 11
13. ఇది కోతకు సమయం ---- 40
14. ఉన్నవాడవని ----------- 14
15. ఊహించలేని --------------79
16. ఎండిన ఎడారి ------------ 33
17. ఎంత మధురమో --------- 35
18. ఎంత మధురమైనది ----- 73
19. ఎనలేని స్తుతులతో ----- --53
20. ఏ గుంపులో ---------------- 25
21. కృపామయుడా ------------ 8
22. కృపా సత్య---------------- 72
23. కానుకల పాత్ర ------------ 44
24. కీర్తనీయుడా----------------91
25. కుమ్మరి ఓ కుమ్మరి-------82
26. చాటించుడి -------------- 65
27. జీవిత యాత్రలో ----------60
28. జీవిత యాత్రలోనే ---------70
29. తనువు నాదిదిగో------------80
30. దేవా నా జీవితమిదిగో------84
31. దేవునికి స్తోత్రము ----------- 2
32. దేవుని స్తుతియించుడి------77
33. దేవుని వాక్యము-------------92
34. దేవుడు మంచివాడు--------96
35. దయగను -------------------- 5
36. దేవ సంస్తుతి ---------------- 6
37. దేవా నీ దివ్య -------------- 30
38. దేవునియందు నిరీక్షణ ---- 38
39. దేవుడు మనకు ------------ 63
40. నాకేమి కొదువ --------------74
41. నా ప్రాణమా --------------- 16
42. నా ప్రాణమా నా సర్వ ----- 52
43. నావన్ని అంగీక ------------ 42
44. నిన్ను నేను ---------------- 51
45. నిండు మనసుతో-----------78
46. నీ కృప ఉంటె చాలు-------94
47. నీ భారం -------------------- 69
48. నీతి గల యెహోవా ------- 49
49. నీ నామమే-------------------85
50. నీవు తోడై యున్న----------101
51. నేనునూ నా ఇంటి --------- 62
52. నేనున్న స్థితిలోనే----------87

53. పరమ ద్రాక్ష ------------------- 29

54. పవిత్రుడును-------------------97

55. పైనున్న – ఆకాశమందున----86

56. ప్రకటింతును ----------------- 45

57. ప్రియ యేసు రాజా ----------- 47

58. ప్రియ యేసు నిర్మించితివి---93

59. ప్రేమ లేని వాడ -------------- 27

60. ప్రేమ శాశ్వత ---------------- 23

61. పూర్వకాలమందున----------95

62. ఫలములనాశించిన---------- 61

63. భీకరుండౌ---------------------81

64. మహోన్నతమైన-------------99

65. మహోన్నతుడా ------------- 64

66. మాకు కాదు ------------------- 26

67. యెహోవా నీ కృపా ----------- 4

68. యెహోవా నా బలమా -------- 7

69. యెహోవా నీ నామము ప-----13

70. యెహోవా నిన్ను ------------- 15

71. యెహోవా నాకు -------------- 18

72. యెహోవా నీ నామము-------- 19

73. యెహోవా సత్య దేవా -------- 20

74. యెహోవా నా కాపరి లేమేమి - 32

75. యెహోవా నా కాపరి ---------- 48

76. యెహోవా నా కాపరి ---------- 54

77. యెహోవా నా కాపరి ---------- 59

78. యెహోవా నా మొర ----------- 55

79. యెహోవాను గానము ---- 56

80. యెహోవా నా దేవా ----- 57

81. యెహోవాను స్తుతియి-—75

82. యెహోవా యందలి-----98

83. యెహోవా సన్నిధిని ---- 66

84. యేసు చావొందే ---------- 37

85. రండి ఉత్సాహించి -------- 9

86. రండి యెహోవాను ------- 31

87. రాజా నీ సన్నిధిలోనే ----- 67

88. రుచి చూచి ఎరిగితిని------71

89. లెక్కింపలేని --------------- 3

90. వాన కురిసి ---------------- 22

91. విడువను నిను ------------ 58

92. శ్రీమంతుడైన ------------- 24

93. సమర్పణ చేయుము ----- 41

94. సర్వ చిత్తంబు ------------ 50

95. సంఘమా మేలుకొనుమా--46

96. సాగెదను నేను ------------ 28

97. సిలువలో ------------------ 36

98. సీయోను పాటలు-----------83

99. సురూపమైన -------------- 34

100. స్తుతించుడి --------------- 17

101. స్తుతి యాగము ------------ 12

102. స్తుతి పాత్రుడా-------------76

## పాట - 1

**పల్లవి:** అన్ని కాలంబుల – నున్న యెహోవా ని
నెన్నదరంబయో – కన్న తండ్రి
వన్నె కెక్కిన మోక్ష – వాసాళి సన్నుతు
లున్నతమై యుండ – మున్నె నీకు ||అన్ని||

1) నిన్ను బ్రకటన సేయ – నిఖిల లోకములను - బన్నుగ జేసిన – బలుడ వీవె
ఉన్న లోకంబుల – నుడుగక కరుణా సం - పన్నతతో నేలు – ప్రభుడ వీవె
అన్ని జీవుల నెరిగి – యాహార మిచ్చుచు - నున్న సర్వజ్ఞుం – డవు నీవే
ఎన్న శక్యముగాక – ఉన్న లక్షణముల - సన్నుతించుటకు నే – జాలుదునా ||అన్ని||

2) పుట్టింప నీవంచు – బోషింప నీవంచు - గిట్టింప నీవంచు – గీర్తింతును
వట్టి పనికి మాలి – నట్టి మానవుల చేపట్టి - రక్షింప బా – ధ్యుండ వంచు
దట్టమైన కృపను దరి జేర్చ నాకిచ్చిపట్టయి - నిలచియుండు – ప్రభుడ వంచు
గట్టడచే గడ – ముట్టుదనుక - నాపట్టుకొలది నిన్ను – బ్రస్తుతింతు ||అన్ని||

3) కారుణ్య నిధి వీవు – కఠినాత్ముడను నేను - భూరి శుద్ధుడ వీవు – పాపి నేను
సార భాగ్యుడ వీవు – జగతిలో నాకన్న - దారిద్రుడే లేడు – తరచి చూడ
సార సద్గుణముల – సంపన్నుడవు నీవు - ఘోర దుర్గుణ సం – చారి, నేను
ఏ రీతి స్తుతియింతు – నే రీతి సేవింతు - నేర మెన్నక ప్రోవ – నెర నమ్మితి ||అన్ని||

## పాట - 2

**పల్లవి:** దేవునికి స్తోత్రము గానము చేయుటయే మంచిది
మనమందరము స్తుతిగానము చేయుటయే మంచిది

1) గుండె చెదరిన వారిని బాగుచేయువాడని (2)
వారి గాయములన్నియు కట్టుచున్నవాడని (2) ||దేవునికి||

2) నక్షత్రముల సంఖ్యను ఆయనే నియమించెను (2)
వాటికన్నియు పేరులు పెట్టియున్నవాడని (2) ||దేవునికి||

3) ప్రభువు గొప్పవాడును అధిక శక్తి సంపన్నుడు (2)
జ్ఞానమునకు ఆయనే మితియు లేనివాడని (2) ||దేవునికి||

4) ఆయన ఆకాశమున్ మేఘములతో కప్పును (2)

భూమికొరకు వర్షము సిద్ధపరచువాడని (2) ||దేవునికి||

5) పర్వతములలో గడ్డిని పశువులకు మొలిపించెను (2)

అరచు పిల్లకాకులకును ఆహారము తానీయును (2) ||దేవునికి||

6) గుఱ్ఱముల నరులందలి బలము నానందించడు (2)

కృపను వేడు వారిలో సంతసించువాడని (2) ||దేవునికి||

7) యెరుషలేమా యెహోవను సీయోను నీ దేవుని (2)

కీర్తించుము కొనియాడుము ఆనందించువాడని (2) ||దేవునికి||

**పాట – 3**

**పల్లవి:** లెక్కింపలేని స్తోత్రముల్ - దేవా ఎల్లప్పుడూ నే పాడెదన్

ఇంత వరకు నా బ్రతుకులో (2) - నువ్వు చేసిన మేళ్ళకై ||లెక్కింపలేని||

1) ఆకాశమహాకాశముల్ - వాటియందున్న సర్వంబును (2)

భూమిలో కనబడునవన్ని - ప్రభువా నిన్నే కీర్తించును ||లెక్కింపలేని||

2) అడవిలో నివసించువన్ని - సుడిగాలియు మంచును (2)

భూమిపైనున్నవన్ని - దేవా నిన్నే పొగడును ||లెక్కింపలేని||

3) నీటిలో నివసించు ప్రాణుల్ - ఈ భువిలోన జీవ రాసుల్ (2)

ఆకాశమున ఎగురునవన్ని - ప్రభువా నిన్నే కీర్తించును ||లెక్కింపలేని||

**పాట - 4**

**పల్లవి:** యెహోవా నీ కృపాతిశయమును - నిత్యము కీర్తింతున్

1) తరతరములకు నీ విశ్వాస్యత - తెలియపరచెదను

కలువరి సిలువ రక్తముతో నిబంధన స్థిరపరచి

పాపము క్షమియించె (2) ||యెహోవా||

2) నీదు వాత్సల్యము నాపై - నూతనముగా నుండున్

నీదు విశ్వాస్యత గొప్పదై - మారనిదై యుండున్ ||యెహోవా||

3) ప్రతిశోధనపై నీవు నాకు - విజయము నిచ్చెదవు

నన్ను విడిపించుటకు నీవు - నమ్మతగిన వాడవు ||యెహోవా||

4) క్రీస్తు రాకడ వరకు నన్ను - నిందా రహితునిగా

నమ్మకమైయున్న నా ప్రభువా - నన్ను కాచెదవు ||యెహోవా||

5) మంచి పోరాటము పోరాడి - జయమును పొందెదను
నీతి కిరీటము నిచ్చెడు ప్రభువును - నిరతము కీర్తింతున్ ||యెహోవా||

**పాట - 5**

**పల్లవి:** దయగను మా దేవా యెహోవా - దీనజన రక్షకా సర్వేశా (2)

1) సర్వ సృష్టి కర్తవు సర్వాంతర్యామివి - సర్వోన్నతుడవు సర్వ శక్తిమంతుడవు (2)
సర్వదా నిన్నే స్తుతియింతుమయ్యా (2)
సాటిలేని సత్య దేవుడా సన్నుతింతుము నీదు నామము (2) ||దయగను||

2) ఆజ్ఞను మీరి అవిధేయులమై - అపరాధులమై నీకు దూరమైతిమి (2)
నీదు సుతుని బంపి సమాధాన పరచిన (2)
శాంతి ప్రదాత జీవన దాత సన్నుతింతుము నీదు నామము (2) ||దయగను||

3) ఆశ్చర్యకరములు నీదు సంకల్పములు
ఆలోచనకర్తవు నీవు అద్వితీయ దేవుడా (2)
అతి మధురం మనోహరం నీ నోటి మాటలు (2)
అనుసరింతుము ఆరాధింతుము ఆత్మతో సత్యముతోను (2) ||దయగను||

**పాట - 6**

**పల్లవి:** దేవ సంస్తుతి చేయవే మనసా శ్రీ-మంతుడగు యెహోవ సంస్తుతి చేయవే మనసా
దేవ సంస్తుతి చేయుమా నా – జీవమా యెహోవా దేవుని
పావన నామము నుతించుమా – నా యంతరంగము లోపసించు నో సమస్తమా ||దేవ||

1) జీవమా, యెహోవా నీకు – జేసిన మేళ్ళన్ మరువకు (2)
నీవు చేసిన పాతకంబులను – మన్నించి జబ్బు
లేవియున్ లేకుండ జేయును – ఆ కారణముచే ||దేవ||

2) యవ్వనంబు పక్షిరాజు – యవ్వనంబు వలెనే క్రొత్త (2)
యవ్వనంబై వెలయునట్లుగా – మే లిచ్చి నీదు
భావమును సంతుష్టిపరచునుగా – ఆ కారణముచే ||దేవ||

3) పడమటికి తూర్పెంత ఎడమో – పాపములకు మనకు నంత (2)
ఎడము కలుగజేసియున్నాడు – మన పాపములను
ఎడముగానే చేసియున్నాడు – ఆ కారణముచే ||దేవ||

4) కొడుకులపై తండ్రి జాలి – పడు విధముగా భక్తిపరుల (2)
యెడల జాలి పడును దేవుండు – తన భక్తిపరుల
యెడల జాలిపడును దేవుండు – ఆ కారణముచే ||దేవ||

**పాట - 7**

**పల్లవి:** యెహోవా నా బలమా - యదార్థమైనది నీ మార్గం
పరిపూర్ణమైనది నీ మార్గం (2) - యెహోవా...

1) నా శత్రువులు నను చుట్టినను - నరకపు పాశములరికట్టినను (2)
వరదవలె భక్తిహీనులు పొర్లిన (2) - విడువక నను ఎడబాయని దేవా (2) ||యెహోవా||

2) మరణపుటురులలో మరువక మొరలిడ - ఉన్నతదుర్గమై రక్షణ శృంగమై (2)
తన ఆలయములో నా మొఱ్ఱ వినెను (2) - అదరెను ధరణి భయకంపముచే (2) ||యెహోవా||

3) నా దీపమును వెలిగించువాడు - నా చీకటిని వెలుగుగా చేయును (2)
జలరాసులనుండి బలమైన చేతితో (2) - వెలుపల చేర్చిన బలమైన దేవుడ (2) ||యెహోవా||

4) పౌరుషముగల ప్రభు కోపింపగా - పర్వతముల పునాదులు వణకెను (2)
తన నోటనుండి వచ్చిన అగ్ని (2) - దహించివేసెను వైరులనెల్లన్ (2) ||యెహోవా||

5) మేఘములపై ఆయన వచ్చును - మేఘములను తన మాటుగ జేయును (2)
ఉరుములు మెరుపులు మెండుగ జేసి (2) - అపజయమిచ్చును అపవాదికిని (2) ||యెహోవా||

6) దయగలవారిపై దయ చూపించును - కఠినులయెడల వికటము జూపును (2)
గర్విష్ఠుల యొక్క గర్వమునణచును (2) - సర్వమునెరిగిన సర్వాధికారి (2) ||యెహోవా||

7) నా కాళ్ళను లేడి కాళ్లుగా జేసి - ఎత్తైన స్థలములో శక్తితో నిలిపి (2)
రక్షణ కేడెము నాకందించి (2) - అక్షయముగ తన పక్షము జేర్చిన (2) ||యెహోవా||

8) యెహోవా జీవముగల దేవా - బహుగా స్తుతులకు అర్హుడ నీవే (2)
అన్యజనులలో ధన్యత చూపుచు (2) - హల్లెలూయ స్తుతిగానము చేసెద (2) ||యెహోవా||

**పాట - 8**

**పల్లవి:** కృపామయుడా – నీలోనా (2)
నివసింప జేసినందున - ఇదిగో నా స్తుతుల సింహాసనం
నీలో నివసింప జేసినందునా - ఇదిగో నా స్తుతుల సింహాసనం ||కృపామయుడా||

1) ఏ అపాయము నా గుడారము - సమీపించనీయక (2)

నా మార్గములన్నిటిలో - నీవే ఆశ్రయమైనందున (2) ||కృపామయుడా||

**2)** చీకటి నుండి వెలుగులోనికి - నన్ను పిలచిన తేజోమయా (2)

రాజవంశములో - యాజకత్వము చేసెదను (2) ||కృపామయుడా||

**3)** ఏ యోగ్యత లేని నాకు - జీవ కిరీటమిచ్చుటకు (2)

నీ కృప నను వీడక - శాశ్వత కృపగా మారెను (2) ||కృపామయుడా||

**పాట - 9**

**పల్లవి:** రండి ఉత్సాహించి పాడుదము - రక్షణ దుర్గము మన ప్రభువే (2)

**1)** రండి కృతజ్ఞత స్తోత్రముతో - రారాజు సన్నిధికేగుదము (2)

సత్ప్రభు నామము కీర్తనలన్ - సంతోష గానము చేయుదము ||రండి||

**2)** మన ప్రభువే మహా దేవుండు - ఘన మహాత్యము గల రాజు (2)

భూమ్యాగాధపు లోయలును - భూధర శిఖరములాయనవే ||రండి||

**3)** సముద్రము సృష్టించెనాయనదే - సత్యుని హస్తమే భువిజేసెన్ (2)

ఆయన దైవము పాలితుల - ఆయన మేపెడి గొర్రెలము ||రండి||

**4)** ఆ ప్రభు సన్నిధి మోకరించి - ఆయన ముందర మ్రొక్కుదము (2)

ఆయన మాటలు గైకొనిన - అయ్యవి మనకెంతో మేలగును ||రండి||

**పాట - 10**

**పల్లవి:** ఆరాధించెదము ఆత్మతో నిరతము - యెహోవా దేవుని మనమంతా

ఆనంద గానము మనసారా చేయుచు (2) - అనుదినం కీర్తింతుము రారాజును (2) ||ఆరాధించెదము||

**1)** అక్షయ నాథుడు అద్వితీయుడు - పరిశుద్ధ దేవుడు నిత్య నివాసియు (2)

ఆద్యంత రహితుడు అదృశ్య రూపుడు (2)

అమరుడై యున్నవాడు మన దేవుడు (2) ||ఆరాధించెదము||

**2)** సత్య స్వరూపి సర్వోన్నతుడు - మహిమాన్వితుడు మనకును తండ్రియే (2)

ప్రభువైన క్రీస్తుకు తండ్రియైన దేవుడు (2)

పరమందు ఆసీనుడు పూజార్హుడు (2) ||ఆరాధించెదము||

**3)** సమస్తమునకు జీవాధారుడై - శ్రేష్ఠ ఈవులనిడు జ్యోతిర్మయుడై (2)

భువియందు కృప జూపు కరుణా సంపన్నుడు (2)

యుగములకు కర్తయే శ్రీమంతుడు (2) ||ఆరాధించెదము||

**పాట - 11**

**పల్లవి:** ఇశ్రాయేలు సైన్యములకు ముందు నడచిన దైవమా (2)

నేడు మాతో కూడా నుండి మమ్ము నడిపించుము (2)

**1)** సొలొమోను దేవాలయములో నీదు మేఘము రాగానే (2)

యాజకులు నీ తేజో మహిమకు నిలువలేకపోయిరి (2) ||ఇశ్రాయేలు||

**2)** పూర్వము ప్రవక్తలతో నరుల రక్షణ ప్రకటించి (2)

నన్ను వెదకని వారికి నే దొరికితి నంటివి (2) ||ఇశ్రాయేలు||

**3)** నరులయందు నీదు ప్రేమ క్రీస్తు ద్వారా బయలుపరచి (2)

సిలువ రక్తము చేత మమ్ము రక్షించి యుంటివి (2) ||ఇశ్రాయేలు||

**పాట - 12**

**పల్లవి:** స్తుతి యాగము చేయుదము - స్తుతి గీతము పాడెదము

స్తుతులందు మా యెహోవా - స్తోత్రార్హుడా ఘనుండా

**1)** సర్వ జగతికి కర్తవు - సర్వజనులకు తండ్రివి (2)

సర్వజ్ఞానము కలిగినట్టి - సర్వశక్తి సంపన్నుడా (2) ||స్తుతి యాగము||

**2)** నిత్యజీవ ప్రదాతవు - నీతి కలిగిన రాజువు (2)

నిత్యజీవము కలిగినట్టి - నిత్య సత్య దేవుడా (2) ||స్తుతి యాగము||

**3)** ప్రేమయై వెలుగొందు వాడవు - పూర్ణశుద్ధ పవిత్రుడా (2)

దీర్ఘశాంతము కలిగినట్టి - న్యాయమూర్తివి నీవేగా (2) ||స్తుతి యాగము||

**4)** ఆత్మయై ప్రభవిల్లువాడవు - ఆది యంతము లేని వాడవు (2)

దివ్య కాంతులు కలిగినట్టి - తేజోమూర్తివి నీవేగ (2) ||స్తుతి యాగము||

**పాట - 13**

**పల్లవి:** యెహోవా నీ నామము పరిశుద్ధమైనది

ఎల్లరు నినువేడంగా పూజ్యనీయమైనది (2)

**1)** వేల్పులలో సమమెవరయ్యా నీకన్నా ఈ భూవిలో

వందితుడవు నీవేనయ్యా అందుకో మా స్తుతులు (2) ||యెహోవా||

**2)** సర్వ సృష్టికర్తవు నీవు సర్వశక్తిమంతుడ నీవే

సర్వాంతర్యామివి నీవు సర్వజ్ఞాన నిధివి నీవే (2) ||యెహోవా||

3) ఆత్మ స్వరూపుడ నీవే అద్వితీయ సత్యదేవ
ఆరాధింతును యదార్థముగా ఆత్మతో సత్యముతో (2) ||యెహోవా||

4) దిక్కులేని దీనుల మొరను ఆలకించు వాడవు నీవే
దారి చూపి దరి చేర్చగను మా గొప్ప దేవుడవు నీవే (2) ||యెహోవా||

5) సమాజముగా కూడుట మానక నిను సేవించెదము
సజీవులకు దేవుడ నీవే మనసారా కీర్తించెదము (2) ||యెహోవా||

**పాట - 14**

**పల్లవి:** ఉన్నవాడవని నిన్ను నమ్మానయ్యా
రక్షించు వాడవని నీకై వేచానయ్య యెహోవా (2)

1) మోషేకు ముందుండి నడిపించావు
ఆ సముద్రమును పాయలు చేసి దాటించావు (2)
మన్నాను కురిపించి ఆకలిని తీర్చిన దేవా (2)
నా ముందు నీవు ఉండిన సాగిపోదునో యెహోవా (2) ||ఉన్నవాడవని||

2) దానియేలు సింహపు గుహలో బందీగా ఉండిన వేళ
బలవంతుడివై నీవు అందున్నావు (2)
సింహాల నోళ్లను మూయించిన ఓ ఘనుడా (2)
నా తోడు నీవుండిన భయపడనో యెహోవా (2) ||ఉన్నవాడవని||

3) యుద్ధమందు ఇశ్రాయేలును అపజయమే ఆవరించగా
యెహోషువ కన్నీటితో నీ సన్నిధి ప్రార్థించగా (2)
సూర్యుణ్ణి గిబియోనులో నిలిపిన ఓ ఘనదేవా (2)
నా ముందు నీవుండిన సాగిపోదునో యెహోవా (2) ||ఉన్నవాడవని||

**పాట - 15**

**పల్లవి:** యెహోవా నిన్ను స్తుతించుట నాకెంతో మంచిది
మహోన్నతుని నామమును కీర్తించుట మంచిది
రాజుల రాజా నీ కార్యములు వివరించుట మంచిది

1) అరుణోదయమున నా ప్రభువా తరగని నీ ప్రేమ అమృతము
అనుభవించుచు దినదినము నీ సువార్తను ప్రకటింతును ||యెహోవా||

**2)** నా స్థితిగతులను ఎరిగితివి నన్నెంతగా ప్రేమించితివి

హృదయనాథుడా ఆత్మరూపుడా వివరింతును నేను నీ ప్రేమను ||యెహోవా||

**3)** ప్రాణము ఆత్మ దేహమును దేవా నీకే అర్పింతును

సాగిపోదును నీదు సేవలో సాక్షిగానే యుండెదను ||యెహోవా||

**పాట - 16**

**పల్లవి:** నా ప్రాణమా నా సర్వమా – ఆయన చేసిన

మేళ్లన్ మరువకు – మరువకుమా – (2) ||నా ప్రాణమా||

**1)** నా జీవిత గమనము – నా జీవన గమ్యము - నా ఎత్తైన శైలము – నా రక్షణ శృంగము

అందులకై యెహోవాకు స్తుతిగానము చేసేదను (2) ||నా ప్రాణమా||

**2)** నా ఆలోచన కర్త – నా ఆదరణ కర్త నా ఆశ్రయ దుర్గము – నా ఆనంద మార్గము

అందులకై యెహోవాకు స్తుతిగానము చేసేదను (2) ||నా ప్రాణమా||

**పాట - 17**

**పల్లవి:** స్తుతించుడి యెహోవా దేవుని సూర్యచంద్రులారా - పవిత్ర దూతగణ సేనాధిపతికి

ఉన్నతస్థలములలో యెహోవాను స్తుతించుడి

**1)** కాంతిగల నక్షత్రములారా పరమాకాశమా (2)

ఆకాశజలమా ఆవిరి హిమమా అగ్ని తుఫాను

మహాసముద్ర పర్వత వృక్ష మృగములు పశువులారా

ప్రశంసించుడి ఫలవృక్షములు పరమ తండ్రిని యెహోవాను స్తుతించుడి ||స్తుతిం||

**2)** రాజులు ప్రజలు న్యాయాధిపతులు అధిపతులారా (2)

బాలురు యౌవన కన్యక వృద్ధులు ప్రభును స్తుతించుడి

ప్రాకు జీవులు పలువిధ పక్షులు పాడి స్తుతించుడి

ప్రశంసించుడి ప్రభావమహిమలు పరమతండ్రిని యెహోవాను స్తుతించుడి ||స్తుతిం||

**పాట - 18**

**పల్లవి:** యెహోవా నాకు వెలుగయ్యె - యెహోవా నాకు రక్షణయ్యె

నా ప్రాణ దుర్గమయ్యె - నేను ఎవరికీ ఎన్నడు భయపడను (2)

**1)** నా తండ్రియు నా తల్లియు - ఒకవేళ మరచినను (2)

ఆపత్కాలమందు చేయి విడువకను

యెహోవా నన్ను చేరదీయును (2) ||యెహోవా||

**2)** నా కొండయు నా కోటయు - నా ఆశ్రయము నీవే (2)

నేనెల్లప్పుడు -ప్రభు సన్నిధిలో స్తుతిగానము చేసెదను (2) ||యెహోవా||

**3)** నాకు మార్గమును ఉపదేశమును ఆలోచన అనుగ్రహించే (2)

నీ ఆజ్ఞలలో - జీవించుటకు కృపతో నింపి- కాపాడుము (2) ||యెహోవా||

**పాట - 19**

**పల్లవి:** యెహోవా- నీ నామము - ఎంతో బలమైనది ఆ... ఆ (3) ||యెహోవా||

**1)** మోషే ప్రార్థించగా - మన్నాను కురిపించితివి (2)

యెహోషువా ప్రార్థించగా - సూర్యచంద్రుల నాపితివి (2) ||యెహోవా||

**2)** నీ ప్రజల పక్షముగా - యుద్ధములు చేసిన దేవా (2)

అగ్నిలో పడవేసిన - భయమేమి లేకుండిరి (2) ||యెహోవా||

**3)** పౌలు సీలను బంధించి - చెరసాలలో వేసినా (2)

పాటలతో ప్రార్థించగా - సంకెళ్ళు విడిపోయెను (2) ||యెహోవా||

**4)** నీ సత్య వాక్యము ద్వారా- మమ్ములను కని ఉంటివి (2)

నీ దత్తపుత్రులుగా- మమ్ములను గైకొంటివి (2) ||యెహోవా||

**5)** పరలోకపు ఆశీస్సులు- మాకు ప్రాప్తించే క్రీస్తేసులో (2)

ఆ నిరీక్షణను కలిగి- పయనింతుము నీ మార్గమున (2) ||యెహోవా||

**పాట - 20**

**పల్లవి:** యెహోవా సత్యదేవా - నీ శరణు కోరితిన్ నీ శరణు కోరితిన్

నీవెన్నడు నను విడనాడవని (2) నా రక్షణకర్త నీవేయని (2)

**1)** నీవే ఆశ్రయ దుర్గమై - నా కోటవై నాధుడవై (2)

నన్ను కదలింపనీయవని - నాకు ఆశ్రయం నీవనీ (2) ||యెహోవా||

**2)** నీదు సత్య సువార్తయే - నా జీవమై మార్గమునై (2)

నన్ను నడిపించు చుక్కానివై - నాకు ఆధారం నీవనీ (2) ||యెహోవా||

**పాట - 21**

**పల్లవి:** ఆత్మ స్వరూపి అనంత వాసి అందుకో నా స్తుతి

సన్నుతింతు నీ కీర్తి (2)

1) నీ సుతుని బోలి నేను జీవింప - నిత్యత్వమందె నీ సంకల్పమాయే (2)

నీ రూపమిచ్చి - నన్ను నిర్మించితివి (2)

అందుకే నేను పాడెదన్ నీ ఘననామ కీర్తిన్ ||ఆత్మ||

2) నేను చెడిపడినపుడు నన్ను ఎడబాయక నీ సుతుని బంపి వెదకి రక్షించితివి (2)

నా యెడల నీ ప్రేమ కుమ్మరించితివి (2)

అందుకే నేను పాడెదన్ నీ ఘననామ కీర్తిన్ ||ఆత్మ||

3) నీతి ఫలములు కలిగి నిన్ను ప్రచురింప నీ రూపమున మార్చు శుద్ధాత్మ నాకిచ్చి

నీ రాజ్య వాసిగా యాజకునిగా జేసితివి (2)

అందుకే నేను పాడెదన్ నీ ఘననామ కీర్తిన్ ||ఆత్మ||

**పాట - 22**

**పల్లవి:** వాన కురిసి వెలయకముందే కారు చీకటి క్రమ్మక ముందే

బాల్య దినముల యందే

బ్రతుకు యేసులో మనసా (2)

1) భూమ్యాకాశములు- నశించిపోయిన సూర్యచంద్రులు గతించిపోయిన (2)

దేవుని మాటలు - జీవపు ఊటలు (2)

తెలుసుకోవే మనసా - తెలుసుకోవే మనసా (2) ||వాన||

2) లేని ఆశలు ఎందుకే మనసా – కాని పనులు చేయకే మనసా (2)

ప్రభుని పలుకు - మనిషి గెలుపు (2)

తెలుసుకోవే మనసా - తెలుసుకోవే మనసా (2) ||వాన||

3) నిదురపోక మేల్కొని యుండవే - క్రీస్తు బోధ పిలుపు వినవే (2)

చివరి గడియ – సమీపమాయె (2)

తెలుసుకోవే మనసా - తెలుసుకోవే మనసా (2) ||వాన||

**పాట - 23**

**పల్లవి:** ప్రేమ శాశ్వత కాలముండును - ప్రేమ అన్నిటిలో శ్రేష్ఠము

1) ప్రేమ విలువను సిలువ జూపె - ప్రేమ ఎట్టిదో ప్రభువు నేర్పె ఆ ... ఆ... (2)

ప్రేమ చూపు నరుల యెడల - ప్రేమ కలిగియుండు ప్రియుడా ||ప్రేమ||

2) ప్రేమలో దీర్ఘశాంతము - ప్రేమలో దయాళుత్వము (2)

ప్రేమ సహింప నేర్పును - ప్రేమ కలిగియుండు ప్రియుడా ||ప్రేమ||

3) ప్రేమలో డంబముండదు - ప్రేమ ఉప్పొంగదెప్పుడు (2)
ప్రేమలో తగ్గింపున్నది - ప్రేమ కలిగియుండు ప్రియుడా ||ప్రేమ||

4) ప్రేమించు సహోదరుని - ప్రార్థించు శత్రువుకై (2)
ప్రేమ యేసుని మనస్సు - ప్రేమ కలిగియుండు ప్రియుడా ||ప్రేమ||

5) ప్రేమలో సత్యమున్నది - ప్రేమ సంతోషమిచ్చును (2)
ప్రేమయే సమాధానము - ప్రేమ కలిగియుండు ప్రియుడా ||ప్రేమ||

6) విశ్వాసము నిరీక్షణ - ప్రేమ ఈ మూడు నిలచున్ (2)
వీటిలో శ్రేష్ఠమైనది - ప్రేమ యే ప్రేమ ||ప్రేమ||

**పాట - 24**

**పల్లవి:** శ్రీమంతుడైన యెహోవా దేవుని మహిమను వివరించగలనా
మరి యొకనితో పోల్చగలనా ||శ్రీమంతుడైన||

1) జ్ఞానము చేత ఆకాశమును భూమిని సృష్టించినాడు (2)
పగటికి సూర్యుని రాత్రికి చంద్రుని తారల నియమించినాడు
వెలుగును కలిగించినాడు (2) ||శ్రీమంతుడైన||

2) సముద్రము చీల్చి ఆరిన నేలపై - తన ప్రజలను నడిపినాడు (2)
బాహువు చాచి రాజుల కూల్చి - అద్భుతములు చేసినాడు
కానానుకు చేర్చినాడు (2) ||శ్రీమంతుడైన||

3) మరణము నుండి నా ప్రాణమును ప్రేమతో తప్పించినాడు (2)
శ్రమలో నన్ను - నా దుఃఖమును కృపతో తొలగించినాడు
క్షేమము కలిగించినాడు (2) ||శ్రీమంతుడైన||

**పాట-25**

**పల్లవి:** ఏ గుంపులో నుంటివో ఎరిగి తెలుసుకో – గుర్తెరిగి తెలుసుకో (2)
జాగు చేయక వేగ మేలుకో (2) ||ఏ గుంపులో||

1) మరణమనెడి మొదటి గుంపు - మారని గుంపు – నిర్జీవపు గుంపు (2)
దురాత్మ బలముతో తిరిగెడి గుంపు (2) ||ఏ గుంపులో||

2) మెచ్చుకొనుట కిచ్చకంబు లాడెడి గుంపు – నులివెచ్చని గుంపు (2)

చచ్చియుండిన సమాధుల గుంపు (2) ||ఏ గుంపులో||

3) కరుణ లేక కఠినమైన కరుగని గుంపు – గుర్తెరుగని గుంపు (2)

కరకు కల్గిన కఠోరపు గుంపు (2) ||ఏ గుంపులో||

4) యేసు వాక్యమనగ నేమో ఎరుగని గుంపు – విననియ్యని గుంపు (2)

ముద్ర వేసిన మూర్ఖుల గుంపు (2) ||ఏ గుంపులో||

5) ధరణి నరుల తరిమి కొట్టు దయ్యపు గుంపు – అదే కయ్యపు గుంపు (2)

పరమ తండ్రిని ఎదిరించెడి గుంపు (2) ||ఏ గుంపులో||

**పాట - 26**

**పల్లవి:** మాకు కాదు యెహోవా మాకు కాదు

నీకే నీకే మహిమ ఘనత ప్రభావము చెల్లు గాక (2)

1) బండనుండి జీవజలం పారినప్పుడు

మిన్ను నుండి పరమ మన్నా కురిసినప్పుడు ||2||

సముద్రమే పాయలుగా చీలినప్పుడు (2)

బయలుపడెను నీ మహిమ తెలుప బడెను నీ ఘనత (2)

ఎల్లరకు దేవుడవని ఎరుగునట్లుగా (2) ||మాకు కాదు||

2) కరము చాపి నీ సన్నిధి వేడినప్పుడు

కఠిన హృదయుడైన నన్ను మార్చినప్పుడు ||2||

నా జీవిత సంకటములు బాపినప్పుడు (2)

తెలుసుకొంటి నీ మార్గం నేర్చుకుంటి నీ వాక్యం (2)

జీవము గల దేవుడవని ప్రకటింపగా ||మాకు కాదు||

**పాట - 27**

**పల్లవి:** ప్రేమ లేని వాడనైనా ప్రభు వ్యర్థుడను వ్యర్థుడన్ (2)

1) కయీను వలె నేను క్రోధము - కలిగియు తమ్ముని ద్వేషించుచు

అర్పణలు అర్పించినా - వ్యర్థుడను వ్యర్థుడన్ ||ప్రేమ లేని||

2) తప్పిన తమ్ముని ఓర్వలేని - తండ్రి సంతోషము చూడలేని

అన్నవలే నేనుండినా - వ్యర్థుడను వ్యర్థుడన్ ||ప్రేమ లేని||

3) శిశువులు దీవెన పొందగను - శిష్యులు ఆటంక పరిచిరే

శిలవలే నేనుండినా - వ్యర్ధుడను వ్యర్ధుడన్ ||ప్రేమ లేని||

**4)** నాణేము లాశించినాడు యూదా - నటనము చేసెను

నమ్రతగా కపట ప్రేమ కలిగినా - వ్యర్ధుడను వ్యర్ధుడన్ ||ప్రేమ లేని||

**5)** ఎందరో ప్రభువుని ఎరుగక - ఎండిన ఎముకల వలెనుండగా

ఏమాత్రమూ నేనెరుగనిచో - వ్యర్ధుడను వ్యర్ధుడన్ ||ప్రేమ లేని||

**6)** తొల్లిటి నా ప్రేమ విడచియు - కూలిన నా స్థితి మరచియు

నులివెచ్చగా నేనుండినా - వ్యర్ధుడను వ్యర్ధుడన్ ||ప్రేమ లేని||

**పాట – 28**

**పల్లవి:** సాగెదను నేను యేసు తోడను - లోకమంతా యేసు కై గెల్వ సాగెదన్

ఆటంకంబులెన్ని శోధనంబు లుండినన్

వెనుక తట్టు - చూడకుండ సాగిపోవుదన్

సాగెదన్ - ముందుకే - గెల్వ సాగెదన్

చాటిస్తూ పాప ఫలితము ఆ ఘోర నరకము

శ్రీ యేసు ప్రేమను - పరలోక రాజ్యము

**అ. ప:** ఆనందమే - ఆనందమే సిల్వ వార్త చాటుట ఆనందమే

ఎంత సుందరంబులైనవి యా – పాదములు

సిద్ధ మనసు తోడ సేవ కెళ్ళినప్పుడు (2)

**1)** పాప వ్యసనములలో పడిచెడియున్న

దుష్ట లక్షణములతో నశించిపోయినా

నామకార్థ క్రైస్తవంతో జీవిస్తూ ఉన్నా

పలువిధ మతంబులందు సాగిపోతున్న - అయ్యయ్యో చూడుము

ఈ దేశ ప్రజలను - చావుకైపట్టబడితిరి విడిపింపరెవ్వరూ

పోయెదవా నీవు రక్షింప వారిని ||ఆనందమే||

**2)** ఈ సువార్త సేవ కొరకు పిలవబడితిమి

చాటుటకు ఎంతయో రుణస్తులమేగా

ప్రకటించేడి భారం మోపబడియున్నది

ప్రకటింపనిచో అయ్యో - నాకు శ్రమయేగా

వెళ్లేదన్ సర్వలోక ప్రజల యొద్దకు
సువార్త సేవ విషయంలో సిగ్గేమి లేకుండా
సమస్త జనులను శిష్యులుగా చేద్దాం ||ఆనందమే||

**పాట – 29**

**పల్లవి:** పరమ ద్రాక్ష వనమా ప్రభు క్రీస్తుని సంఘమా
కోతకు వేళాయెగా నీతి ఫలములీయుమా (2) ||పరమ||

**1)** పరిశుద్ధ స్థలము నందునా - పారు జీవనదుల చెంతనా (2)
నాటబడి యున్నచో - పరిపక్వమౌదువు (2)
నీ దేవుని మందిరాన నిరతము జీవింతువు (2) ||పరమ||

**2)** సారవంతమైన పొలములో - రాళ్ళు ఏరియున్న నేలలో (2)
ముండ్ల గచ్చ పొదలు నరికి యున్న తోటలో (2)
ముదమారగ పరమతండ్రి నిన్ను పెంచె గనుమా (2) ||పరమ||

**3)** నిద్రించుచున్న సంఘమా - నీ చీకటి పార ద్రోలుమా (2)
క్రీస్తు వెలుగు నీపై ప్రసరింప నీయుమా (2)
నిత్య సత్యముల వెలుగు ఫలములనందీయుమా (2) ||పరమ||

**4)** నిరాశను విడిచి పెట్టుమా - కృపా సాగరమున చేరుమా (2)
విశ్వాస ప్రేమలను కవచముగా ధరించుమా (2)
నీతి రాజు యేసు తోడ నిరతము జీవించుమా (2) ||పరమ||

**పాట - 30**

**పల్లవి:** దేవా నీ దివ్య వాక్యము - ఈవిగ మాకు దొరికెను

**1)** పాపముతో నిండిన మమ్మున్ - దీపమువంటి వాక్యమే ఓ...
కల్వరికి నడిపించి - కలుషములను తొలగించి (2)
మా హృదయము వెలిగించెను, ఓ... || దేవా||

**2)** పాలవంటి వాక్యము - తేనె కంటె మధురము
వెండి బంగారముల - వెల యెంత యైనను (2)
తులతూగవు నీ వాక్యముతో ఓ... || దేవా||

**3)** నీ వాక్యము నీరై యుండెన్ - మా దాహము తీర్చుచుండెన్

ఆ నీరె మాకు పానము స్నానము (2)

నీ వాక్యము మాకొసగితివి ఓ... || దేవా||

**4)** నిర్మల క్షీరము వంటిది – నిత్యాహారము వంటిది ఓ ...

నీ పాలతో మము పెంచి - నీ తోటలో మము ఉంచి (2)

నీ బలమును మా కీయుమా ఓ... || దేవా||

**5)** సుత్తియై మెత్తన చేయున్ - విత్తనమై ఫలియించును

ఖడ్గమువలె దూయుచు - కలుషములను కోయుచు (2)

నీ మహిమను మా కీయుమా ఓ... || దేవా||

**6)** అద్దము వలె దిద్దును మమ్మున్ - అగ్నివలె కాల్చును చెత్తన్ ఓ...

నీ వాక్యము వివరించి - మా లోటును సవరించి (2)

నీ రూపము మా కీయుమా ఓ... || దేవా||

**పాట - 31**

**పల్లవి:** రండి యెహొవాను గూర్చి - ఉత్సాహగానము చేసెదము

ఆయనే మన పోషకుడు – నమ్మదగిన దేవుడని

**1)** కష్టనష్టములెన్నున్న – పొంగు సాగరాలెదురైనా

ఆయనే మన ఆశ్రయం – ఇరుకులో ఇబ్బందులో ||రండి||

**2)** విరిగి నలిగిన హృదయముతో – దేవదేవుని సన్నిధిలో

అనిశము ప్రార్థించిన – కలుగు ఈవులు మనకెన్నో ||రండి||

**3)** త్రోవ తప్పిన వారలను – చేరదీసే నాధుడని

నీతి సూర్యుండాయనేయని – నిత్యము స్తుతి చేయుదము ||రండి||

**పాట – 32**

**పల్లవి:** యెహొవా నా కాపరి లేమేమి కలుగదు (2)

తన మహా కృపతో బ్రోచి నన్ను మనుపు నాతడే (2) ||యెహొవా||

**1)** పచ్చికగలచోట్ల నన్ను పరుండ జేయుచు (2)

గడు హెచ్చగు సౌఖ్యములు సదా ఇచ్చు నాతడే (2) ||యెహొవా||

**2)** శాంతికర జలములకు నన్ను సాగజేయుచు (2)

విశ్రాంతి ప్రాణమునకు కొసంగు విభుడు ఆతడే (2) ||యెహొవా||

3) గాఢాంధకారమైన లోయల గుండ బోయిన (2)

నే కీడుకు భయపడనిక నా తోడు ఆయనే (2) ||యెహోవా||

4) దుడ్డు కర్రతో శత్రువుల దరుమ గొట్టుచు (2)

దన దొడ్డదండముతో నీతి దారిలో నడుపు (2) ||యెహోవా||

5) అందరిలో నన్ను నెంచి యధిక ప్రేమతో (2)

గడు విందు లొసంగి తృప్తిపరచు విభుడు ఆయనే (2) ||యెహోవా||

6) ముఖము కళగా నుండునట్లు మంచి తైలమున్ (2)

నా సఖుడు నాకు బూయుచుండు సకల వేళలన్ (2) ||యెహోవా||

7) బ్రతుకు దినములన్నిట నాకు బంటుల వలెనే (2)

నను వెదకి కృపా క్షేమములు నా వెంటవచ్చును (2) ||యెహోవా||

**పాట – 33**

**పల్లవి:** ఎండిన ఎడారి వీచే వడగాలి

ఎడ తెగనియాత్ర నడుచునందాకా - శ్రీ యేసు నాయక

1) మితిలేని ఎండ కనరాని నీడ - నీరాయే ఆశ రగిలేది పాశ (2)

ఈ కొలిమియందే బలము నొంది చేతు యాత్ర - నిను చేరుదాక (2) ||ఎండిన||

2) బలముడిగిపోయె - బరువాయె యాత్ర తడబడగ యానం - కొడిగట్టె ప్రాణం (2)

నీ పదములంటి - శిరము వంచి కన్నుమూసే తుది గడియదాకా (2) ||ఎండిన||

3) అతి వృద్ధచాయ బలురక్కసైన - ఆదరణ లేక విధివికలమైన (2)

నిను వీడనయ్యా ప్రాణ ప్రియుడా యేసు రాజా విడుతు తుదిశ్వాస (2) ||ఎండిన||

**పాట – 34**

**పల్లవి:** సురూపమైన సొగసైన లేదు త్రుణీకరింపబడెను

విసర్జించిరి - మనుజులెల్లరును దైవమే చేయి వీడెనూ

పదివేలలోన అతి సుందరుండు రూపునే కోల్పోయెను ఆహా...హా (2)

**అ. ప:** పరిశుద్ధమే యేసుని రక్తం - ప్రవహించెను కల్వరిలో

కడుగబడితిన్ పావన రక్తంతో - తండ్రి అయిన దేవుని ఆరాధింతున్

1) వ్యసనాక్రాంతుడుగా - వ్యాధిగ్రస్తుడిగా కనిపించే నా ప్రియుడు

మనము చూడనొల్లని స్వరూపుడాయే మనమెన్నికచేయలేదు

పదివేలలోన అతి శ్రేష్ఠనీయుడు దీనునిగా చేయబడెను ఆహా...హా ||పరిశు||

2) మన దోషములకై గాయముల నొందె స్వస్థత నిచ్చే ప్రియుడే

మన సమాధానార్థ శిక్ష భరియించి నలుగ గొట్టబడెను

పదివేలలోన అతిమనోహరుడు రక్తపు ముద్దాయెను ఆహా...హా ||పరిశు||

3) తన వేదన గాంచిరి - మృతుడాయెను ప్రియరక్షకుండు యేసు

తిరుగుబాటును చేసిన మనకై విజ్ఞాపన చేసెను ప్రభువు

పదివేలలోన తండ్రికి ప్రియసుతుడు మృతిబొందియు జీవించెను ఆహా...హా ||పరిశు||

## పాట – 35

**పల్లవి:** ఎంత మధురమో - యేసుని ప్రేమ - ఎంత మధురమో నా యేసుని ప్రేమ

ప్రేమా... ప్రేమా... ప్రేమా... ప్రేమా

1) అంధకారబంధము నన్నావరింపగా - అంధుడనై ప్రభుయేసుని ఎరుగకుంటిని

బంధముల్ తెంచెను బ్రతికించెను నన్ను

పాపబంధముల్ తెంచెను బ్రతికించెను నన్ను ||ఎంత||

2) రక్షించువారు లేక పక్షినైతిని - భక్షకుడు బాణము గురిపెట్టియుండెను

బంధముల్ తెంచెను బ్రతికించెను నన్ను

పాపబంధముల్ తెంచెను బ్రతికించెను నన్ను ||ఎంత||

3) ఎన్నో పాపములు చేసి మూటకడితిని - ఎన్నో మోసములు చేసి - దోషినైతిని

బంధముల్ తెంచెను - బ్రతికించెను నన్ను

పాపబంధముల్ తెంచెను బ్రతికించెను నన్ను ||ఎంత||

4) పాప రోగినై నేను పడియుండగా - భ్రష్టుడనైన నన్ను బ్రతికించెనుగా

బంధముల్ తెంచెను - బ్రతికించెను నన్ను

పాపబంధముల్ తెంచెను బ్రతికించెను నన్ను ||ఎంత||

## పాట – 36

**పల్లవి:** సిలువలో -సిలువలో నా ప్రభువా

శ్రమలలో - శ్రమలలో నలిగేవా

1) సిలువలో నీ మేను - నిలచేనా – మేకులతో

బరువుతో నీ తనువు -ఒరిగెను వేదనతో ||సిలువ||

2) ముండ్లతో ఆ మకుటం -అల్లెనే నీ తలకు
చిరకతో నీ దాహం - తీర్చునా ఈ లోకం ||సిలువ||

3) ప్రక్కలో బల్లెముతో – గ్రక్కునా పొడిచారా
రక్తమే కారేనా? - శాంతమే మిగిలేనా? ||సిలువ||

4) సిలువలో యేసుప్రభు - శ్రమలలో క్రీస్తు మహా
జాలిలేని మా కోసం - యేలనో ఈ సహనం ||సిలువ||

**పాట – 37**

**పల్లవి:** యేసు చావొందే సిలువపై నా కొరకు నీ కొరకే
ఎంతో గొప్ప శ్రమ నోర్చెను నా కొరకు నీ కొరకే

1) నదివోలె యేసురక్తము - సిలువలో నుండి ప్రవహించె (2)
పాపము కడుగ మలినము తుడువ ఆ ప్రశస్తరక్తమే ||యేసు||

2) పాపశిక్ష పొంద తగియుంటిమి మనశిక్ష ప్రభువే వహించెను
నలుగగొట్టబడె పొడువబడె మనకై - అంగీకరించు యేసుని ||యేసు||

3) నేడే నీ మనసు మార్చుకో – నీ పాపపు డాగులు తుడుచుకో (2)
నీ ఆత్మ తనువులు శుద్ధిపరచుకో - క్రీస్తుయేసు రక్తములో ||యేసు||

**పాట – 38**

**పల్లవి:** దేవునియందు - నిరీక్షణ యుంచి ఆయనను స్తుతించు - నా ప్రాణమా (2)

1) ఏ అపాయము రాకుండ నిన్ను - దివారాత్రులు కాపాడువాడు (2)
ప్రతిక్షణం నీ - పక్షముండు రక్షకుడు (2) ||దేవుని||

2) తల్లి తన బిడ్డను మరచినను – మరువడు నీ దేవుడు నిన్ను (2)
తల్లికన్న తండ్రికన్న ఉత్తముడు (2) ||దేవుని||

3) నీకు సహాయము చేయువాడు - సదా ఆదుకొనువాడు ఆయనే (2)
ఆధారము - ఆదరణ ఆయనలో (2) ||దేవుని||

4) నీకు విరోధముగా రూపించిన - ఏవిధ ఆయుధమును వర్ధిల్లదు (2)
శత్రువులు మిత్రులుగా – మారుదురు (2) ||దేవుని||

5) పర్వతములు తొలగిపోయినను – తన కృప నిను ఎన్నడు వీడదు (2)
కనికర - సంపన్నుడు - నా దేవుడు (2) ||దేవుని||

### పాట – 39

**పల్లవి:** అదిగో అంజూరము ఓ క్రైస్తవ - చిగురించెను చూడుము (2)

ఇదిగో నేను త్వరగా వత్తును సిద్ధ పడుడి అను స్వరమును వినవా ||అదిగో||

**1)** నూరు సంవత్సరములు - చాటెను నోవాహు దేవుని మాటలు

పాటించక ప్రభు మాటలు వారలు (2)

నీటిలో మునిగిరి పాఠము నీకిది (2) ||అదిగో||

**2)** జ్ఞాపకముంచుము లోతు సతీమణి - శాప నగర ప్రియ స్నేహితురాలు

ఆపద నెరిగియు ఆశను వీడక (2)

నాశనమొందెను పాఠము నీకిది(2) ||అదిగో||

**3)** లోకము మోసము రంగుల వలయము - నాశన కూపము నిరతము శోకము

యేసే మార్గము సత్యము జీవము (2)

యేసుని రాజ్యము నిత్యానందము (2) ||అదిగో||

### పాట – 40

**పల్లవి:** ఇది కోతకు సమయం - పనివారి తరుణం ప్రార్థన చేయుదమా

పైరును చూచెదమా - పంటను కోయుదమా

**1)** కోతెంతో విస్తారమాయెనే - కోతకుపనివారు కొదువాయెనే -

ప్రభుయేసు నిధులన్ని నిలువాయెనే ||ఇది||

**2)** సంఘమా మౌనము దాల్చకుమా - కోసేటి పనిలోన పాల్గొందుమా

యజమాని నిధులన్ని - నీకే గదా ||ఇది||

**3)** శ్రమలేని ఫలితంబు నీకియ్యగా - వలదంచు వెనుదీసి విడిపోదువా

జీవార్థ ఫలములను భుజియింతమా ||ఇది||

### పాట – 41

**పల్లవి:** సమర్పణ చేయుము ప్రభువునకు

నీ దేహము ధనము సమయమును (2)

**1)** అబ్రామును అడిగెను ప్రభువప్పుడు - ఇస్సాకును అర్పణ ఇమ్మనెను (2)

నీ బిడ్డను సేవకు నిచ్చెదవా (2) నీవిచ్చెదవా ||సమర్పణ||

**2)** ప్రియము దేవునికి హేబేలు బలి - హేయము కయీనుని అర్పణము (2)

కళంకము లేని హృదయమును (2) నీ నిచ్చెదవా ||సమర్పణ||

**3)** ఐదు రొట్టెలు చేపలు రెండు - ఐదు వేలకు ఆహారముగా అర్పించెను (2)

బాలుడొకవేళ – అట్లిచ్చేదవా ||సమర్పణ||

**4)** ప్రభుని ప్రేమించిన పేదరాలు - కాసులు రెండిచ్చెను కానుకగా (2)

జీవనమంతయు దేవునికిచ్చెన్ నీవిచ్చెదవా ||సమర్పణ||

**5)** నీ దేహము దేవుని ఆలయము - నీ దేవుడు మలిచిన మందిరము (2)

సజీవయాగముగా నిచ్చెదవా నీవిచ్చెదవా ||సమర్పణ||

**పాట – 42**

**పల్లవి:** నావన్ని యంగీకరించుమీ దేవా - నన్నెపుడు నీవు కరుణించుమీ

నావన్ని కృపచేత - నీ వలన నొందిన

భావంబు నను నేను బహు ధైర్య మొందెద ||నావన్ని||

**1)** నీకు నా ప్రాణము - నిజముగా నర్పించి (2)

నీకు మీదు గట్టి నీ కొరకు నిల్పెద ||నావన్ని||

**2)** సత్యంబు నీ ప్రేమ చక్కగా మదిబూని (2)

నిత్యంబు గరముల నీ సేవ జేసెద ||నావన్ని||

**3)** నీ సేవ జరిగెడు - నీయాలయమునకు (2)

నాశచే నడిపించు మరల నా పదములు ||నావన్ని||

**4)** పెదవులతో నేను - బెంపుగ నీ వార్త (2)

గదలక ప్రకటింప గలిగించు దృఢభక్తి ||నావన్ని||

**పాట – 43**

**పల్లవి:** ఆత్మ నియమము ద్వారా - సాగి పోవుదము (2)

విశ్వాసమునకు కర్తయు దానిని కొనసాగించెడు యేసుని జూచుచు

ఓపికతో మనము సాగి పోవుదము ||ఆత్మ||

**1)** భక్తి హీనులకు నీతిని జాటుచు - జల ప్రళయమున

యోడలో జేరిన - నోవహు వలె మనము - సాగి పోవుదము ||ఆత్మ||

**2)** సిద్ధపరచిన పురమును - జేర వాగ్దానములను

నమ్మి నడిచిన అబ్రహాము వలె - సాగి పోవుదము ||ఆత్మ||

**3)** ఘోరమైన యా జారత్వమునకు - దూరముగాను
పారిపోయిన - యోసేపును పోలి - సాగి పోవుదము ||ఆత్మ||

**4)** దేవుని ప్రజలతో శ్రమయే మేలని - ఐగుప్తు పాపపు
భోగము విడిచిన మోషేవలె మనము - సాగి పోవుదము ||ఆత్మ||

**5)** శరీరమునకు చీకు కలిగిన ను - నిరీక్షణతో నిలిచి సహించిన
యోబు వలె మనము - సాగి పోవుదము ||ఆత్మ||

**6)** పరిశుద్ధతతో నిలిచిన వాడై - ధైర్యముగా వాక్యము బోధించిన
పేతురు వలె మనము - సాగి పోవుదము ||ఆత్మ||

**పాట – 44**

**1)** కానుకల పాత్ర - కరమును తాకంగా కలువరి ప్రేమను కొలవేసి నీవు
కడుప్రేమ నొలకించు పెదవులనే గాక
కనపరుచుము నీ ప్రేమ కానుక రూపమున (2)

**2)** కలవారలేనా నిరుపేదలు నిత్తురు కరువులో ఇచ్చినది సారెపతు స్త్రీయే
కానుకలు ఇచ్చినది నిరుపేదలు కాదా
కడుధాతృత్వము కలదు మాసిదోనియాలో (2)

**3)** బలవంతము లేదు - సణుగులతో వలదు పిసినితనము లేక - విసుగక యిమ్ము
తక్కువగా కాక ఎక్కువగా యిమ్ము
మక్కువతో ఇచ్చినదే లెక్కింపబడును (2)

**పాట – 45**

**పల్లవి:** ప్రకటింతును నీ సువార్తను సకల జనులకు సహనముతో
సత్య వాక్యము ధ్యానింతును సమయమునందు అసమయమునందు

**1)** లోకము నన్ను ద్వేషించినా - లోకులు నన్ను దూషించినా (2)
నా వారు నను నిందించినా - నా వారు నన్ను విడనాడినా
నిందలు మోపి హింసలు పెట్టినా - ప్రకటింతును నీ సువార్తను (2) ||ప్రక||

**2)** తల్లిదండ్రులు తరిమేసినా - అన్నదమ్ములు త్రోసేసినా (2)
కదలక యేసుని అడుగులలో - తడబడకుండా నడిచెదను
మరణము నన్ను వెంటాడినా - ప్రాణము నాలో ఉన్నంతవరకు (2) ||ప్రక||

**3)** ఆత్మల రక్షణ కొరకై నేను - అలయక ముందుకు సాగెదను (2)
అంతము వరకు ప్రకటింతును - అశువులు బాసిన ప్రభు యేసును
హతసాక్షులలో చేరుటకై - కలవరమొందెద సువార్తకై (2) ||ప్రక||

**పాట – 46**

**పల్లవి:** సంఘమా మేలుకొనుమా ప్రేమ భావాలు నింపుకొనుమా

**1)** కులము బలమని తలపోయక - కలహం ద్వేషం విడనాడుమా...... (2)
రక్షకుడేసుని ఆశించుమా (2) కలుగును క్షేమము కలకాలము (2) ||సంఘమా||

**2)** కలదు విలువ ప్రభు సేవకు - కలిసి మెలిసి నడయాడుమా...... (2)
చెలిమి కలిగి జీవించగా (2) - కలత వెలత ఎడబాయును (2) ||సంఘమా||

**3)** మనసు నిలుపు న్యాయానికి - నిజము పలుకు ప్రతివానితో...... (2)
కలదు జయము సత్యానికి (2) - సాగిపొమ్ము ప్రభుదారిలో (2) ||సంఘమా||

**పాట – 47**

**పల్లవి:** ప్రియ యేసు రాజా నీ రాక కొరకై నేనెదురు చూచుచుంటినో
నా ఆశ తీర నా కన్నులారా నేనెప్పుడూ నిన్ను చూతునో

**1)** మేఘములపై ఏసు బూర ధ్వనితో పిలిచే ఆ దినము ఎప్పుడొచ్చునో (2)
ధరణిలో నా యాత్ర ముగియించి నే పరమపురి చేరే దినమెప్పుడో (2) ||ప్రియ||

**2)** బంగారు వీధులలో శృంగారముగా తిరిగే ఆ దినము ఎప్పుడొచ్చునో (2)
పండ్రెండు గుమ్మముల పట్టణములో నా ప్రభుతో హర్షించే దినమెప్పుడో (2) ||ప్రియ||

**3)** కోట్ల దూతల మధ్య కొలువులో - నా ప్రభుతో కలిసుండే దినమెప్పుడో (2)
భక్తకోటి జనుల బృందములో నేజేరి స్తుతియించే దినమెప్పుడో (2) ||ప్రియ||

**పాట – 48**

**పల్లవి:** యెహోవా నా కాపరి నేనాయన స్వాస్థ్యంబును
నాకు నేను చెందను నా జీవమా నీకు దిగులేలనే (2)

**1)** నరులెల్ల నన్ను చీల్చ ఏతెంచినా - యెహోవాయే నాదు శరణందును (2)
యెహోవా అరచేతిలో నేను దాగెదన్ (2)
బ్రతుకంతా యెహోవా ఘన కీర్తి పాడెదన్ (2) నా జీవమా ||యెహోవా||

**2)** తనువెల్ల శ్రమచేత చేత క్షీణించినా - నా వైరులే నన్నపహసించినా (2)

ధరలోనే ధర వీడి పరలోకమేగెదన్ (2)

నా తండ్రినే నేను కనులారా గాంతును (2) నా జీవమా ||యెహోవా||

**పాట – 49**

**పల్లవి:** నీతిగల యెహోవా స్తుతి మీయాత్మతో నర్పించుఁడి మీయాత్మతో

సేవించుడి దాతయౌ మన క్రీస్తు నీతిని దాల్చుకొని సేవించుఁడి ||నీతి||

**1)** చదలఁ బుడమియు రవియు జలధియు నదులు గిరులును జక్కఁగా

సదమలంబగు దైవనామము సర్వదా నుతిఁజేయను ||నీతి||

**2)** సర్వశక్తుని కార్యములకి సర్వరాష్ట్రములన్నియు

గర్వములు వీడి తలలు వంచుచు నుర్విలో నుతిఁజేయను ||నీతి||

**3)** పరమదూతలు నరులు పుడమిని మొరలుబెట్టుచు దేవుని

పరము నందున్నట్టి యేసుని పాదములు సేవింతురు ||నీతి||

**4)** ఇలను భక్తులు గూడుకొనియా బలము గల్గిన దేవుని

వెలయు స్తుతి వే నోళ్లతోడను విసుగు జెందక జేయుడి ||నీతి||

**పాట – 50**

**పల్లవి:** సర్వ చిత్తంబు నీదేనయ్యా స్వరూపమిచ్చు కుమ్మరివే (2)

సారెపైనున్న మంటినయ్యా సరియైన పాత్రన్ చేయుమయ్యా

సర్వేశ్వరా నే రిక్తుండను సర్వదా నిన్నే సేవింతును ||సర్వ||

**1)** ప్రభూ! సిద్ధించు నీ చిత్తమే - ప్రార్థించుచుంటి నీ సన్నిధిన్ (2)

పరికింపు నన్నీ దివసంబున - పరిశుభ్రమైన హిమము కన్నా

పరిశుద్ధున్ జేసి పాలింపుమా - పాపంబు పోవ నను కడుగుమా ||సర్వ||

**2)** నీ చిత్తమే సిద్ధించు ప్రభూ - నిన్నే ప్రార్థింతు నా రక్షకా (2)

నీఛమౌ గాయముల చేతన్ - నిత్యంబు కృంగి అలసియుండ

నిజమైన సర్వ శక్తుండవే - నీ చేత పట్టి నన్ రక్షింపుమా ||సర్వ||

**3)** ఆత్మ స్వరూప నీ చిత్తమే - అనిశంబు చెల్లు ఇహ పరమున (2)

అధికంబుగా నన్ నీ ఆత్మతో - ఆవరింపుమో నా రక్షకా

అందరు నాలో క్రీస్తుని జూడ - ఆత్మతో నన్ను నింపుము దేవా ||సర్వ||

### పాట – 51

**పల్లవి:** నిన్ను నేను విడువను దేవ నీవు నను దీవించు వరకు
నిన్ను నమ్మినవారల నెల్ల నీవు చక్కఁగ దీవించెదవు || నిన్ను నేను ||

**1)** నేను శత్రువునై యుండంగ నీవు నాపై నెనరు జూపి
దాన మిచ్చితివి నా కొరకు దారుఁడౌ నీ ప్రియ పుత్రుని || నిన్ను నేను ||

**2)** త్రోవ దప్పి తిరుగుచుండ దుడుకునైన నన్ను గాంచి
బ్రోవగోరి మదిని నీవు త్రోవను బెట్టితివి నన్ను || నిన్ను నేను ||

**3)** నాటనుండి నేఁటి వరకు నాకుఁ గల్గిన శోధనములలో
నేటుగా నను గాచిన వాఁడవు నీవు గావా, ఓ నా తండ్రి || నిన్ను నేను ||

**4)** ఇంత కాలము నన్ను గాచి యిఁకను నన్ను విడువ వనుచు
సంతసించి మదిని నేను జక్కఁగ నీ దరి జేరితిని || నిన్ను నేను ||

**5)** నీవు గాక యెవరున్నారు నేలపైని నను గాపాడఁ
చేవ లేని నాకు నీవు చేవ గలుగఁ జేయఁ గలవు || నిన్ను నేను ||

**6)** అడుగు వారి కిచ్చెద నంచు నాన తిచ్చినావు గాన
నడిగెద నిను సాహాయ్యంబు నాత్మయై యున్నట్టి తండ్రి || నిన్ను నేను ||

**7)** నాదు ప్రార్థన లన్నియు నీవు నీదు కృపచే నాలకించి
నీదు సరణిని నిల్పి నన్ను నేర్పు దనరఁగ రక్షించితివి || నిన్ను నేను ||

### పాట – 52

**పల్లవి:** నా ప్రాణమా - నా సర్వమా - ఆయన పరిశుద్ధ నామమునకు
సదా స్తుతులను చెల్లించుమా - మరువకు ఆయన మేలులను

**1)** క్షమించును నీ పాపములను - కుదుర్చును నీ రోగములను
కీడు నుండి నీ ప్రాణమును రక్షించి - కరుణా కిరీటము దయచేయును ||నా ప్రాణ||

**2)** నిన్ను మేలులతో తృప్తి పరచున్ - నీ యౌవనము నూతన పరచును
బాధితులకు బహున్యాయము తీర్చు - యెహోవా యెంతో దయాళుడు ||నా ప్రాణ||

**3)** స్థిరపరచె తన సింహాసనము - సర్వలోకమును యేలు చుండె
నీ యాజ్ఞలను పాటించెదము - నా ప్రాణమా ప్రభున్ స్తుతించుమా ||నా ప్రాణ||

### పాట – 53

**పల్లవి:** ఎనలేని స్తుతులతో ఆరాధింతును ప్రభువా
దీన మనసుతో - నిన్నే కొలుతుమయా (2)
ఎనలేని స్తుతులతో ఆరాధింతుమో ప్రభువా ||దీన||

**1)** నీ నామగానం - మాకెంతో మధురం నీ దివ్య వాక్యం - మాకెంతో ధన్యం (2)
నీ కార్యములే బహు ఆశ్చర్యములు (2) నీ దీవెనలే వెలలేని గనులు (2) ||దీన||

**2)** దుర్మార్గులందరిని - విడిపించును సన్మార్గమందున - నడిపించును – (2)
దరిచేరి నమ్మిన దీనులందరినీ (2) తన ఆత్మ ద్వారా నడిపించును (2) ||దీన||

### పాట – 54

**పల్లవి:** యెహూవా నా కాపరి - నాకు లేమి లేదు
పచ్చిక గల చోట్ల - మచ్చికతో నడుపున్

**1)** మరణపు చీకటిలో - తిరుగుచుండినను
ఘన దేవుడే నన్ను - కరుణతో - ఆదరించున్ ||యెహూవా||

**2)** పగవారి యెదుట - ప్రేమతో నొక విందు
ప్రభు సిద్ధముచేయున్ - పరవశ మొందెదను ||యెహూవా||

**3)** నూనెతో నా తలను - అభిషేకము చేయున్
నా హృదయము నిండి - పొర్లుచున్నది ||యెహూవా||

**4)** చిరకాలము నేను - ప్రభు మందిరములో
నివాసము చేతున్ - సంతసముగా నుందున్ ||యెహూవా||

### పాట – 55

**పల్లవి:** యెహూవ నా మొరలాలించెను - దన మహా దయను నను గనించెను-
అహర్నిశల దీనహీనుడగు నా - దు హాయనెడు ధ్వని - గ్రహించి మనిపెను ||యెహూవ||

**1)** పిశాచి గడిమి బడగొట్టెను - దన వశాన నను నిలువ బెట్టెను
ప్రశాంత మధుర సువిశేష వాక్పల - నిశాంతమున జేర్చి సేద దీర్చెను ||యెహూవ||

**2)** మదావళము బోలు నా మదిన్ - దన ప్రదీప్త వాక్యము కుశాహతిన్
యథేచ్ఛలన్నిటి గుదించి పాపపు - మొదల్ తుదల్ నరికి దరికి జేర్చెను ||యెహూవ||

**3)** అనీతి వస్త్ర మెడలించెను - యేసునాథు రక్తమున ముంచెను -

వినూత్న యత్నమే దనూని యెన్నడు - గనన్ వినన్ - ప్రేమ నాకు జూపెను ||యెహోవ||

4) విలాపములకు జెవి నిచ్చెను - శ్రమ కలాపములకు సెలవిచ్చెను -

శిలానగము పై కిలాగినను - సుఖ కళావళుల్ మనస్సులోన నిలిపెను ||యెహోవ||

5) అగణ్య పాపి - యని త్రోయక - నన్ను గూర్చి తన సుతుని దాచక -

తెగించి మృతి కొ ప్పగించి పాపపు నెగుల్ దిగుల్ సొగసుగా నణంచెను ||యెహోవ||

**పాట – 56**

**పల్లవి:** యెహోవాను గానము - చేసెదము యేకముగా

మనకు రక్షకుడాయనే - ఆయన మహిమ పాడెదము

ఆయనను వర్ణించెదము - ఆయనే దేవుడు మనకు

1) ఇశ్రాయేలీయులంతా - ఎంతో సురక్షితముగా

సముద్రము మధ్యను - ఆరిన నేలను నడచిరి ||యెహోవాను||

2) ఫరోరథముల సేనలను - తన శ్రేష్ఠాధిపతులను

ఎర్ర సముద్రములోన - ముంచివేసెను యెహోవా ||యెహోవాను||

3) యుద్ధశూరుడేహోవా - నా బలము నా గానము

నా పితరుల దేవుడు - ఆయన పేరు యెహోవా ||యెహోవాను ||

4) నీ మహిమాతిశయమున - కోపాగ్ని రగులజేసి

చెత్తవలె దహించెదవు - నీపై లేచువారిని ||యెహోవాను||

5) వేల్పులలో నీ సముడెవడు? - పరిశుద్ధ మహానీయుడా

అద్భుతమైన పూజ్యుడా - నీవంటి వాడెవడు? || యెహోవాను ||

**పాట – 57**

**పల్లవి:** యెహోవా నా దేవా నిత్యము - నేను నిన్ను స్తుతియించెదన్

1) యెహోవా నా శత్రువులను - నా పై సంతోషింప నీయక

నీవు నన్నుద్ధరించినందుకై నేను - నిన్ను కొనియాడుచున్నాను ||యెహోవా||

2) నేను నీకు మొరపెట్టగా - నీవు నన్ను స్వస్థపరచితివి

నేను సమాధిలోకి - దిగకుండగ - నీవు నన్ను బ్రతికించితివి ||యెహోవా||

3) నేను సమాధిలోకి – దిగిన నా ప్రాణము వలన లాభమా -

మన్ను నిన్ను స్తుతించునా? నీ సత్యమును గూర్చది వివరించునా? ||యెహోవా||

4) ఆయన కోపము నిమిషమే - దయ ఆయుష్కాలముండును
ఏడ్పువచ్చి రాత్రియుండిన ఉదయమున సంతోషము కలుగును ||యెహోవా||

5) నేనెన్నడు కదలనని – నా క్షేమ కాలమున తలచితి
యెహోవా దయ గలిగి నీవే నా పర్వతము స్థిరపరచితివి ||యెహోవా||

6) నీ ముఖము నీవు దాచిన - యెపుడు నేను క్షోభిల్లితి
యెహోవా నీకే మొర పెట్టితిని నా ప్రభువును బ్రతిమాలు కొంటిని ||యెహోవా||

**పాట – 58**

**పల్లవి:** విడువను నిను ఎడబాయనని – నా కభయ మొసంగిన దేవ
నా కభయ మొసంగిన దేవా

1) నేరములెన్నో చేసి చేసి – దారి తప్పి తిరిగితినయ్యా (2)
నేరము బాపుము దేవా – నీ దారిని నడుపుము దేవా
నీ దారిని నడుపుము దేవా ||విడువను||

2) పందులు మేపుచు - ఆకలి బాధతో – పొట్టను మేసినదుష్టుడనయ్యా (2)
నీదరి చేరితినయ్యా - నా తండ్రివి నీవెగదయ్యా
నా తండ్రి వి నీవేగదయ్యా ||విడువను||

3) మహిమ వస్త్రము సమాధానము జోడుగ నాకిల తొడిగితివయ్యా (2)
క్రొవ్విన విందును చేసి నీ కుమారునిగా చేసితివి
నన్ను నీ కుమారునిగా చేసితివి ||విడువను||

4) సుందరమైన విందులు జేసి పరిశుద్ధులతో కలిపితివయ్యా (2)
నిండుగా నా హృదయముతో ప్రభువా వందనమర్పించెదను
ప్రభువా వందనమర్పించెదను ||విడువను||

**పాట – 59**

**పల్లవి:** యెహోవా నా కాపరి - నాకు లేమి కలుగదు
యెహోవా నా కాపరి నాకు లేమి కలుగదు "2"
పచ్చికగల చోట్ల ఆయన నన్ను - పరుండచేయుచున్నాడు
శాంతికరమైన జలముల యొద్ద నన్ను నడిపించుచున్నాడు

**అ.ప.** స్తుతించెదన్... స్తుతించెదన్... స్తుతించెదన్... స్తుతించెదన్ "2" ||యెహోవా||

**1)** నా ప్రాణమునకు ఆయన సేదదీర్చుచున్నాడు తననామమును బట్టి
నీతిమార్గములలో నన్ను నడిపించు చున్నాడు ||యెహోవా||

**2)** గాఢాంధకారపు లోయలో - నేను సంచరించినను ఏ అపాయమునకు
భయపడను నీవు నాకు తోడైయుండు ||యెహోవా||

**3)** నా శత్రువుల ఎదుట నీవు నాకు భోజనము సిద్ధపరచును నూనెతో
నా తల అంటియున్నావు – నా గిన్నె నిండి పొర్లుచున్నది ||యెహోవా||

**4)** నే బ్రతుకు దినములన్నియు - కృపాక్షేమములే నా వెంట వచ్చును
చిరకాలము యెహోవా మందిరములో నేను నివాసం చేసేదను ||యెహోవా||

**పాట – 60**

**పల్లవి:** జీవిత యాత్రలో నాదు గురి నీవెగా నీకు సాటియెవ్వరు యేసువా
నీవు నడిచావు కెరటాలపై నన్ను నడిపించుమో యేసువా

**1)** నన్ను నడిపించు చుక్కాని నీవేకదా నీవేకదా
నన్ను కాపాడు దుర్గంబు నీవేగదా నీవేకదా
నీదు వాక్యంబు సత్యంబుగా నాకు నిరతంబు జీవంబెగా
నేను పయనించు మార్గంబెగా నన్ను నడిపించుమో యేసువా ||జీవిత||

**2)** నాకు నిరతంబు మదిలోన నీధ్యానమే నీధ్యానమే
నేను స్వరమెత్తి వినిపింతు నీ గానమే నీ గానమే
నాకు నీవేగా సర్వస్వము నీదు నామంబె ఆధారము
నాకు సర్వేశ్వరుడనీవెగా నిన్ను స్తుతియింతుమో యేసువా ||జీవిత||

**పాట – 61**

**పల్లవి:** ఫలములనాశించిన - పరలోక తండ్రి - తేరి చూచుచున్నాడు నీ వైపు (2)
ప్రేమతో నిను పెంచిన ప్రియ తోటమాలి - పరీక్షించుచున్నాడు నీ కాపు (2)
ఫలియింపకుండుట నీకు న్యాయమా - యజమాని సహనముతో చెలగాటమా (2)

**1)** ఐగుప్తు నుండి పెరికి తెచ్చినాడు - సంఘ ద్రాక్ష తోటలో నిన్ను నాటినాడు (2)
చుట్టు త్రవ్వి ఎరువు వేసి నీరు పోసినాడు (2)
తన స్వాస్థ్యముగా నిను ప్రత్యేకపరచినాడు (2) ||ఫలియించకుండుట||

**2)** వెదకినప్పుడు నీ యొద్ద ఫలము లేక యుంటే

ఆకులతో నిను చూసి తండ్రి సంతసించునా (2)

ఇవ్వబడిన సమయములో వర్ధిల్లకుంటే (2)

మోడులాంటి నిన్ను ఇంక నరికివేయకుండునా (2) ||ఫలియించకుండుట||

**పాట – 62**

**పల్లవి:** నేనునూ నా ఇంటి వారును యెహోవాను సేవించెదము

ఆయనే సజీవుడని ఆయనే విజేయుడని (2)

సిలువలోన నీకు నాకు విజయము చేకూర్చెనని ||నేనునూ||

**1)** శ్రమలో శోధనలో మరణ బంధకములో శాంతి సమాధానం దయచేసి దేవుడు (2)

ఆశా నిరాశలలో ఆవేదన వలయములో (2)

ఏ దేవుడు చేయలేని అద్భుతములు చేసినాడు (2) ||నేనునూ||

**2)** ఏ పాపము నన్ను ఏలనీయని వాడు - ఏ అపాయమును రాకుండా కాపాడును (2)

కునుకు పాటు లేనివాడు నిదురపోని దేవుడు (2)

నేను నమ్మినవాడు నమ్మదగిన దేవుడు (2) ||నేనునూ||

**3)** దీర్ఘాయువు చేత దీవించు దేవుడు - దీర్ఘ శాంతముతో దీనత్వము నేర్పును (2)

మేలు చేత నా హృదయం తృప్తిపరచు దేవుడు (2)

మేలు చేత కీడునెలా జయించాలో నేర్పును (2) ||నేనునూ||

**పాట – 63**

**పల్లవి:** దేవుడు మనకు ఎల్లప్పుడు (2) - తోడుగ నున్నాడు (2)

**1)** ఏదేనులో ఆదాముతో నుండెన్ (2) - హనోకు తోడనేగెను

దీర్ఘ దర్శకులతో నుండెన్ (2)

ధన్యులు దేవుని గలవారు – తోడుగనున్నాడు ||దేవుడు||

**2)** దైవాజ్ఞను శిరసావహించి (2) - దివ్యముగ నబ్రాహాము

కన్న కొమరుని ఖండించుటకు (2)

ఖడ్గము నెత్తిన యపుడు – తోడుగనున్నాడు ||దేవుడు||

**3)** యోసేపు ద్వేషించ బడినపుడు (2) - గోతిలో త్రోయబడినపుడు

శోధనలో చెరసాలయందు (2)

సింహాసనమెక్కిన యపుడు – తోడుగనున్నాడు ||దేవుడు||

**4)** దావీదు సింహమును ఎదురించి (2) - ధైర్యాన చీల్చినయపుడు
గొల్యాతును హతమార్చినయపుడు (2)
సౌలుచే తరుమబడినపుడు – తోడుగనున్నాడు ||దేవుడు||

**5)** సింహపు బోనులో దానియేలు (2) - షద్రకు మేషా కబేద్నెగో
అగ్ని గుండములో వేయబడెన్ (2)
నల్గురిగా కనబడినపుడు – తోడుగనున్నాడు ||దేవుడు||

**6)** పౌలు బంధించబడినపుడు (2) - పేతురు చెరలో నున్నపుడు
అపోస్తలులు విశ్వాసులు (2)
హింసించబడినయపుడు – తోడుగనున్నాడు ||దేవుడు||

**పాట – 64**

**పల్లవి:** మహోన్నతుడా - నీ కృపలో నేను నివసించుట
నా జీవిత ధన్యతైయున్నది - మహోన్నతుడా

**1)** మోడు బారిన జీవితాలను చిగురింప చేయ గలవు నీవు (2)
మారా అనుభవం మధురముగా - మార్చగలవు నీవు ||మహోన్నతుడా||

**2)** ఆకు వాడక ఆత్మ ఫలములు - ఆనందముతో ఫలియించినా (2)
జీవ జలముల ఊటయైనా - నీటి ఒరను నను నాటితివా ||మహోన్నతుడా||

**3)** వాడ బారని స్వాస్థ్యము నాకై - పరమందు దాచి యుంచితివా (2)
వాగ్ధానఫలము అనుభవింప నీ కృపతో నన్ను పిలచితివా ||మహోన్నతుడా||

**పాట – 65**

**1)** చాటించుడి మనుష్యజాతి కేసు నామము
చాటించుడి యవశ్యమేసు – ప్రేమసారము
జనాదుల విశేష రక్షణ సునాదము – విను పర్యంతము
చాటుదాము చాటుదాము – చాటుదాము చాటుదాము
చాటుదాము చాటుదాము శ్రీయేసు నామము

**2)** కన్నీళ్ళతో విత్తెడు వార లానందంబుతో
నెన్నడు గోయుదు రనెడి వాగ్దత్తంబుతో
మన్నన గోరు భక్తులారా నిండు మైత్రితో మానవ ప్రేమతో

చాటుదాము చాటుదాము – చాటుదాము చాటుదాము

చాటుదాము చాటుదాము – చక్కని మార్గము

**3)** సమీపమందు నుండునేమో చావు కాలము

సదా నశించిపోవువారికీ సుభాగ్యము

విధంబు జూపగోరి యాశతోడ నిత్యము విన్పించు చుందము

చాటుదాము చాటుదాము – చాటుదాము చాటుదాము

చాటుదాము చాటుదాము – సత్య సువార్తను

**పాట – 66**

**పల్లవి:** యెహోవా సన్నిధిని చేర కూడి రారండి

యెహోవా భక్తులారా పాడి కొనియాడుడి (2)

**1)** ఆయనే పూజ్యుడు ఆరాధ్య దైవము - ఆత్మతో సత్యముతో ఆరాధింపగా (2)

ఆనందముగా స్తుతి గీతాలతో అద్వితీయ సత్యదేవుని వేడగా (2) ||యెహోవా||

**2)** కృతజ్ఞతా స్తోత్రములు చెల్లించుడి - కృపగల మన దేవుని కీర్తించుడి (2)

కలుషహరుడు కరుణామయుడు - కనికరమునే కోరుతున్న కన్నతండ్రి (2) ||యెహోవా||

**3)** మృతులలో నుండి క్రీస్తు ప్రభుని లేపిన - మహా బలాతిశయముగల దేవుడు(2)

క్రీస్తుయేసు నందు విశ్వాసముంచు వారికి - తనదు పిల్లలగుటకు అధికారమొసగెను(2)||యెహోవా||

**4)** ఆయన సృష్టిలో శ్రేష్ఠులము - ఆయన మేపెడి గొర్రెలము (2)

ఆయన పాలించు ప్రియ జనాంగమా ఆయనకు విధేయులుగా జీవించుడి(2) ||యెహోవా||

**పాట – 67**

**పల్లవి:** రాజా నీ సన్నిధిలోనే ఉంటానయ్య - మనసారా ఆరాధిస్తు బ్రతికేస్తానయ్య (2)

నేనుండలేనయ్య నే బ్రతుకలేనయ్య (2)

నీవే లేకుండా నేనుండలేనయ్య నీ తోడే లేకుండా నే బ్రతుకలేనయ్య (2)

**1)** నీ సన్నిధానములో సంపూర్ణ సంతోషం - ఆరాధించుకొనే విలువైన అవకాశం (2)

కోల్పోయినవన్ని నాకు ఇచ్చుటకును - బాధల నుండి బ్రతికించుటకును (2)

నీవే లేకపోతే నేనేమైపోదునో (2) ||నేనుండ||

**2)** ఒంటరి పోరు నన్ను విసిగించిన - మనుషులెల్లరు నన్ను తప్పుపట్టినా (2)

ఒంటరివాడే వేయి మంది అన్నావు - నేనున్నానులే భయపడకు అన్నావు (2)

నేనంటే నీకు ఇంత ప్రేమ ఏంటయ్యా (2) ||నేనుండ||

3) ఊపిరాగేవరకు నీతోనే జీవిస్తా - ఏ దారిలో నడిపిన నీ వెంటే నడిచొస్తా (2)

విశ్వానికి కర్త నీవే నా గమ్యము - నీ బాటలో నడుచుట నాకెంతో ఇష్టము (2)

నిన్ను మించిన దేవుడే లేడయ్యా (2) ||నేనుండ||

**పాట – 68**

**పల్లవి:** అందరూ అంతటా మారు మనస్సు పొందవలెనని యేసుకోరెను

అందుకే ఆయన మ్రాను పై తన రక్తమంతయు ధార పోసెను

ఓ మానవ ఇది కానవా ఈ లోకపు బ్రతుకును వీడవ (2) ||అందరూ||

1) ఆ అజ్ఞాన కాలమున చూచి చూడనట్లె ఊరకుండెన్

నీ విజ్ఞాన సమయమున మనసు మార్పుని కోరుచుండెన్

వెరసి చూడక అలసిపోవక కలసిపోదము ఆయనతో (2) ||అందరూ||

2) ఆ ప్రభు యేసు ప్రకటించే - ఆ పరదైసు వరములను

మీ కోసం వచ్చెనని మనసారా ఇత్తునని

ప్రభుని చూచుచు విభునిగాంచుచు పయనించుము ఇక లోకములో (2) ||అందరూ||

3) అలనాడు సోదరులు ప్రకటించే భువి అంతా

ఈనాడు మనమంతా ఆ వాక్యం ధ్యానించ

మారు మనసుకు తగిన ఫలములు ఫలియించుము ఇక లోకములో(2) ||అందరూ||

**పాట – 69**

**పల్లవి:** నీ భారము యెహోవా మీద - మోపుమో క్రైస్తవా

నీ భారము యెహోవా మీద - మోపుమో సోదరా

ఆయనే నిన్ను ఆదుకొనును- ఆయనే నీదు కోరిక తీర్చును (2)

1) సర్వ సృష్టికి మూలకర్తయు- జీవమిచ్చిన జీవదాతయు (2)

ఆదియునూ అంతమునూ (2) ఆయనై యున్నాడు ||నీ భారము||

2) పర్వతంబులు మునిగిపోయినా - గుట్టలన్నియూ సమసిపోయినా (2)

రక్షణయు కేడెమును (2) ఆయనై యున్నాడు ||నీ భారము||

3) ఆపత్కాలములో స్నేహితుండు - వ్యాధి బాధలలో పరమ వైద్యుడు (2)

తన కృప నిరంతరం (2) ఆయనే చూపును ||నీ భారము||

**4)** భక్తిహీనులు కూలిపోవుదురు - దైవభక్తులు తేజరిల్లుదురు (2)

ఉగ్రుడౌను పాపము పై (2) లోకము చూచును నీతిని ||నీ భారము||

**పాట – 70**

**పల్లవి:** జీవిత యాత్రలోనే నా జీవనా యాత్రలో

వెళ్ళే త్రోవలో నా కంటే ముందుగా (2)

నా తోడుగా ....ఆ నా నీడగా……ఆ (2)

నన్ను నడిపించెను నజరేయుడు గలిలయుడు ||జీవిత||

**1)** నా మార్గమందు మధ్యలో జాలి కృపను - చిక్కుకున్న నా నావను (2)

అలలపై నడిచినాడు గాలి తూపానునూ అణచినాడు (2)

చుక్కాని తానై దరిచేర్చినాడు నా నావను ||జీవిత||

**2)** గొర్రెవలె దారి తప్పి తిరుగుచుండగా వెదకి వెదకి వెంబడించీ నను పట్టుకొని (2)

నాకై రక్తమిచ్చి నాకై ప్రాణమిచ్చి (2)

నా త్రోవకు వెలుగు చూపి నడిపించినాడు నా ఇంటికి ||జీవిత||

**పాట – 71**

**పల్లవి:** రుచి చూచి ఎరిగితిని – యెహోవా ఉత్తముడనియు (2)

రక్షకునాశ్రయించి – నే ధన్యుడనైతిని (2) ||రుచి చూచి||

**1)** గొప్ప దేవుడవు నీవే – స్తుతులకు పాత్రుడ నీవే (2)

తప్పక ఆరాధింతున్ – దయాళుడవు నీవే (2) ||రుచి చూచి||

**2)** మహోన్నతుడవగు దేవా – ప్రభావము గలవాడా(2)

మనసార పొగడెదను నీ – ఆశ్చర్యకార్యములన్ (2) ||రుచి చూచి||

**3)** మంచి తనము గల దేవా – అతి శ్రేష్ఠుడవు అందరిలో (2)

ముదమార పాడెద నిన్ను- అతి సుందరడవనియు (2) || రుచి చూచి||

**4)** కృతజ్ఞతా చెల్లింతున్ – ప్రతి దాని కొరకు నేను (2)

దేవుని యందే తృప్తి – పొంది హర్షించెదను (2) || రుచి చూచి||

**5)** ప్రార్థింతును ఎడతెగక – ప్రభు సన్నిధిలో చేరి (2)

సంపూర్ణముగ పొందెదను – అడుగువాటన్నిటిని (2) || రుచి చూచి||

### పాట – 72

**పల్లవి:** కృపా సత్య సంపూర్ణుడా (2)

కృపామయుడా కృప చూపుటే నీ సంకల్పమా ||కృపా||

1) నీ కృప నను విడువక - శాశ్వతముగా కాచెనుగా (2)

మార్పులేని నీ మహా కృపలో (2) మహిమ రాజ్యమున చేర్చుమా ||కృపా||

2) నీ కృప అభిషేక తైలమై - నా తలపై ప్రోక్షించినావు (2)

నిత్యముండు నీ కృపతో (2) నిరతము నను గావుము ప్రభువా ||కృపా||

3) నీ కృప రక్షణ దుర్గమై - నా ముందర నడచిన ప్రభువా (2)

అడ్డుగా వచ్చు సాతాను బలమును (2)

హతమొందించెద నీ కృపతో ||కృపా||

### పాట – 73

**పల్లవి:** ఎంత మధురమైనది యెహోవా నామము

ఎంత పరిశుద్ధమైనది నా దేవుని నామము(2)

ఎంతని వివరించగలను - దేవాది దేవుని ఆత్మ స్వరూపిని ||ఎంత||

1) మమ్మును గూర్చిన నీ ఆలోచన పరిశుద్ధమైనది - అది మాకు ఇలలో మేలైనది(2)

ఆత్మ స్వరూపిగా మార్చినది ||ఎంత||

2) మేము పాప కూపమందు మునిగి ఉండగా నీ ప్రేమ మమ్మును బ్రతికించెగా(2)

పరిశుద్ధునిగా తీర్చెగా ||ఎంత||

3) శక్తి కలిగిన నీదువాక్కులు పరిశుద్ధమైనవి - అవి మాకు ఇలలో వెలుగైనవి (2)

ఆత్మస్వరూపిగా మార్చినవి ||ఎంత||

### పాట – 74

**పల్లవి:** నాకేమి కొదువ నాథుడుండ ఇంకా నాకేమి కొదువ నాథుడుండ

శ్రీకరుండగు దేవుడే నా శ్రేష్ఠపాలకుడు నా యేక రక్షకుడు (2) గనుక నాకేమి

1) తనివీ దీరన్ మే - ళ్ళనుభవింప నేను తనివీ దీరన్ మే - ళ్ళనుభవింప

నను సదా మేళ్ళనెడు పచ్చిక నడిమి మృదువుగ - బండుకొనజేయును ||గనుక||

2) ఎంత శోధన - యెండ యున్న - నాకు ఎంత శోధన - యెండ యున్న

నెంతకు నోరిగర దెపుడు - శాంత బలములు నా చెంతనే యుండున్ ||గనుక||

3) తప్పిపోయిన నన్- దారింబెట్టి నన్ను తప్పిపోయిన నన్- దారింబెట్టి
తెప్పరిల్లజేసి నాకు తీర్చునలసటను - నా తప్పు మన్నించున్ ||గనుక||

**పాట – 75**

**పల్లవి:** యెహోవాను స్తుతియించుడి సర్వభూజనములారా
అను దినము రక్షణ సువార్తనే ప్రకటించుడి
వన వృక్షములు చేయు ఉత్సాహ ధ్వని తోడ
పూర్ణతను ఘోషించు సంద్రములు జతగూడ
పరిశుద్ధ పరిశుద్ధ పరిశుద్ధ ప్రభుడగు - యెహోవాను ఘనపరచుడి ||సర్వ||

1) ఆశ్చర్య క్రియలతో నీతి కార్యములతో - దాతృత్వమే ఆభరణమై (2)
భక్త జన కోటి పై ప్రసరించు తన కృపా బాహుళ్యమే అలంకారమై
దుఃఖముల చెరనుండి ప్రాణమును విడిపించు
పరిశుద్ధ పరిశుద్ధ పరిశుద్ధ ప్రభుడగు యెహోవా ||యెహోవాను||

2) మహిమ గల రాజుగా రాజులకు రాజుగా - మహిలోన తన నామ మహిమా (2)
కరుణాతిశయముతో కఠిన శిక్షలను కలుగ జేసెడి శక్తి గరిమా
శోధనల సుడిలోన రక్షణను కలిగించు
పరిశుద్ధ పరిశుద్ధ పరిశుద్ధ ప్రభుడగు యెహోవా ||యెహోవాను||

**పాట – 76**

**పల్లవి:** స్తుతి పాత్రుడా - స్తోత్రార్హుడా స్తుతులందుకో - పూజార్హుడా -2
ఆకాశమందు నీవు తప్ప - నాకెవరున్నారు నా ప్రభు -2
స్తుతి పాత్రుడా...ఆఆఅ

1) నా శత్రువులు నను తరుముచుండగా - నా యాత్మ నాలో కృంగెనే ప్రభూ -2
నా మనస్సు నీ వైపు త్రిప్పిన వెంటనే - శత్రువుల చేతినుండి
విడిపించినావు - కాపాడినావు(2) ||స్తుతి ||

2) నా ప్రాణ స్నేహితులు నన్ను చూచి దూరాన నిలిచేరు నా ప్రభూ (2)
నీ వాక్య ధ్యానమే నా త్రోవకు వెలుగై -నను నిల్పెను
నీ సన్నిధిలో - నీ సంఘములో (2) ||స్తుతి||

## పాట – 77

**పల్లవి:** దేవుని స్తుతియించుడి

ఎల్లప్పుడు దేవుని స్తుతియించుడి ||దేవుని||

**1)** ఆయన పరిశుద్ధ ఆలయమందు (2)

ఆయన సన్నిధిలో ఆ··· ఆ··· (2) ||ఎల్లప్పుడు||

**2)** ఆయన బలమును ప్రసిద్ధి చేయు (2)

ఆకాశ విశాలమందు ఆ··· ఆ··· (2) ||ఎల్లప్పుడు||

**3)** ఆయన పరాక్రమ కార్యములన్ బట్టి (2)

ఆయన ప్రభావమును ఆ··· ఆ··· (2) ||ఎల్లప్పుడు||

**4)** బూరధ్వనితో ఆయనన్ స్తుతించుడి (2)

స్వరమండలములతో ఆ··· ఆ··· (2) ||ఎల్లప్పుడు||

**5)** సన్న తంతుల సితారతోను (2)

చక్కని స్వరములతో ఆ··· ఆ··· (2) ||ఎల్లప్పుడు||

**6)** తంబురతోను నాట్యముతోను (2)

తంతి వాద్యములతో ఆ··· ఆ··· (2) ||ఎల్లప్పుడు||

**7)** పిల్లనగ్రోవుల చల్లగనూది (2)

ఎల్లప్రజలు జేరి ఆ··· ఆ··· (2) ||ఎల్లప్పుడు||

**8)** మ్రోగుతాళములతో ఆయనన్ స్తుతించుడి (2)

గంభీర తాళముతో ఆ··· ఆ··· (2) ||ఎల్లప్పుడు||

**9)** సకల ప్రాణులు యెహోవాను స్తుతించుడి (2)

హల్లెలూయా ఆమెన్ ఆ··· ఆ··· (2) ||ఎల్లప్పుడు||

## పాట – 78

**పల్లవి:** నిండు మనసుతో నిన్నే కొలిచేము దేవా

రెండు కన్నులలో నిన్నే నిలుపుకొంటిమయ్యా

పండు వెన్నెలే మాకు నీ కరుణ కాంతి (2)

**1)** పరిపక్వమైన మా పాపాల నెల్లబాపి

గురిలేని మా బ్రతుకునకు వెలుగు దారి చూపి(2)

నీ ప్రేమయే జగతికి మోక్ష రాజ్యమందు నిలిపి
పోషించి సంరక్షించుము మా పాలి దైవమా ||నిండు||

2) నీ నీతి రాజ్యమును పాటింతుమయ్యా
నీ అడుగు జాడలోన పయనింతుమయ్యా (2)
నీ ప్రేమయే జగతికి మోక్ష రాజ్యమందు నిలిపి
పోషించి సంరక్షించుము మా పాలి దైవమా ||నిండు||

**పాట – 79**

**పల్లవి:** ఊహించలేని మేలులతో నింపిన మా యెహోవా నీకే మా స్తోత్రము (2)
వర్ణించగలనా నీ కార్యముల్ వివరించగలనా నీ మేలులన్ (2) ||ఊహించలేని||

1) మేలులతో నా హృదయమును తృప్తిపరచినావు - రక్షణ పాత్రగూర్చి నిన్ను స్తుతియింతును (2)
ఇశ్రాయేలు దేవుడా నా రక్షకా - స్తుతియింతును నీ నామమునే (2) ||ఊహించలేని||

2) నా దీనస్థితిని నీవు మార్చినావు - జీవితానికి విలువనిచ్చినావు (2)
నీ కృపకు నన్ను ఆహ్వానించినావు - నీ సన్నిధి నాకు తోడునిచ్చినావు (2) ||ఊహించలేని||

**పాట – 80**

**పల్లవి:** తనువు నాదిదిగో గై కొనుమీ యో ప్రభువా నీ పనికిఁ బ్రతిష్ఠించుమీ
దినములు క్షణములు దీసికొని యవి నీదు వినతిన్ బ్రవహింపఁ జే
యను శక్తి నీయుమీ ||తనువు||

1) ఘనమైన నీ ప్రేమ కారణంబున నీకై పనిచేయఁ జేతు లివిగో
యనయంబు నీ విషయ మై సొగసుగాఁ జురుకు దనముతో ఁ బరుగెత్త
వినయ పాదము లివిగో ||తనువు||

2) స్వర మిదిగో కొనుమీ వరరాజ నిను గూర్చి నిరతమ్ము పాడనిమ్ము
మరియు పెదవు లివిగో మహనీయమైన నీ పరిశుద్ధ వార్తతో
బరిపూర్ణముగా నింపు ||తనువు||

3) వెండి పసిఁడి యివిగో వీస మైనను నాకై యుండవలె నని కోరను
నిండైన నీ యిష్ట నియమంబు చొప్పున మెండుగ వాడఁ బరి మితయౌ
జ్ఞానం బిదిగో ||తనువు||

4) నా యిష్ట మిదిగో యిది నీ యిష్టముగఁ జేయ నా యిష్ట మిఁకఁ గాదది

నా యిచ్చు యున్నట్టి నా హృదయ మిదిగో నీ కే యియ్యది రాజ

కీయ సింహాసనమౌ ||తనువు||

5) ఉన్న నా ప్రేమ నీ సన్నిధానమున నే నెన్నఁడు ధార వోయన్ నన్ను

నీ వానిగ నాథా గైకొను మపుడు చెన్నుగ నీ వశమై స్థిర ముగ నుండెదఁ ||తనువు||

**పాట – 81**

**పల్లవి:** భీకరుండౌ మా యెహోవా - పీఠ మెదుటన్ గూడరే

యేకమై సాష్టాంగపడి - సర్వేశ్వరుని గొనియాడరే ||భీక||

1) మట్టితోనే మమ్ము నెల్ల - మానవులుగ సృజించెను

ఇట్టి శక్తుండౌ ప్రభున్మే - మెచ్చుగా మది నెంతుము ||భీక||

2) ఏరితోడు లేక మము స - ర్వేశ్వరుడు సృష్టించెను

ధారుణిందానొక్కడే మా - దైవమని పూజింతుము ||భీక||

3) పుట్టగిట్టంజేయఁదానై - నట్టిదేవుని శక్తిని

బట్టుగా లోకస్థులారా - ప్రస్తుతింపరే భక్తిని ||భీక||

4) మిక్కిలి కష్టంబులతో - మిత్తికిని బాల్పొందను

దిక్కులేని గొఱ్ఱెలట్లు - దిరుగజేర్పన్ మందను ||భీక||

**పాట – 82**

**పల్లవి:** తంఁడ్రియైన యెహోవా మా దైవమా - తరతరములు నీవే మా పూజ్యుడా

మనసారా నిన్నే ప్రేమించెదము

ముదమార నిన్నే సేవించెదము (2) ||తంఁడ్రియైన||

1) నోటి మాట చేత సర్వ సృష్టిని సృజియించి - నేలమంటితో నరుని చేసి జీవాత్మను నొసగినావు (2)

సృష్టికర్తవైన మా జీవముగల దేవా (2)

స్తుతించి కొనియాడి ఆరాధింతుము (2)

**అ. ప.:** ఆరాధన ఆరాధన నీకే మా ఆరాధన ఆత్మతోను సత్యముతోను ఆరాధన (2) ||తంఁడ్రియైన||

2) సృష్టిలో శ్రేష్ఠులుగా మమ్ముంచితివి - సృష్టిపై అధికారము మాకు నిచ్చితివి (2)

మమ్ము పాలించు మా ఘనమైన రాజా(2)

మనసారా నిన్నే మహిమపరుతుము (2) ||ఆరాధన||

2) నీదు తిన్నని మార్గమును వదిలి దూరమైనప్పుడు - నీదు సుతుని పంపి వెదకి రక్షించితివి (2)

క్రీస్తు యేసు నందు నీ దయా సంకల్పముకై (2)

కృతజ్ఞతా స్తుతులందుకో కరుణామయుడా (2) ||ఆరాధన||

3) సంఘమే కదా నిన్ను మహిమపరచు కేంద్రము సంఘమునకు శిరస్సుగా క్రీస్తుని నియమించితివి (2)

సంఘము ద్వారానే నీ జ్ఞానము ప్రకటించెదము (2)

సమాజముగా కూడి నిన్ను ఆరాధింతును (2) ||ఆరాధన||

**పాట – 83**

**పల్లవి:** సీయోను పాటలు సంతోషముగా - పాడుచు సీయోను వెళ్ళుదము (2)

1) లోకాన శాశ్వతానందమేమియు - లేదని చెప్పెను ప్రియుడేసు (2)

పొందవలె నీ లోకమునందు - కొంతకాలమెన్నో శ్రమలు (2) ||సీయోను||

2) ఐగుప్తును విడచినట్టి మీరు - అరణ్యవాసులే ఈ ధరలో (2)

నిత్యనివాసము లేదిలలోన - నేత్రాలు కానానుపై నిల్పుడి (2) ||సీయోను||

3) మారాను పోలిన చేదైన స్థలముల - ద్వారా పోవలసియున్ననేమి (2)

నీ రక్షకుండగు యేసే నడుపును - మారని తనదు మాట నమ్ము (2) ||సీయోను||\

4) ఐగుప్తు ఆశలనన్నియు విడిచి - రంగుగ యేసుని వెంబడించి (2)

పాడైన కోరహు పాపంబుమాని - విధేయులై విరాజిల్లుడి (2) ||సీయోను||

**పాట – 84**

**పల్లవి:** దేవా నా జీవితమిదిగో నీ సొంతం - ప్రతి క్షణం నీ పనికై అర్పితం (2)

నా వరకైతే బ్రతుకుట నీ కోసం - చావైతే ఎంత గొప్ప లాభం (2)

నా శరీరము నీ కొరకై ప్రతిష్ఠితం - సజీవయాగముగా నీకు సమర్పితం (2) ||దేవా||

1) నా కరములు నా పదములు నీ పనిలో - అరిగి నలిగి పోవాలి ఇలలో

సర్వేంద్రియములు అలుపెరుగక నీ సేవలో - అలసి సొలసి పోవాలి నాలో (2) ||నా శరీరము||

2) నా కాలము అనుకూలము నీ చిత్తముకై - ధనము ఘనము సమస్తము నీ పనికై

నా మరణము నీ చరణముల చెంతకై - నిన్ను మహిమపరిచి నేలకొరుగుటకై (2) ||నా శరీరము||

**పాట – 85**

**పల్లవి:** నీ నామమే స్తుతియింతును నిఖిలలోక పూజిత

అను దినము నీ సేవ – నేచేతునయ్యా

1) సర్వము నీవైన సర్వేశ్వరా ఆది అంతములేని అమరుండవు (2)

శరణము నీవే కరుణించు దేవా(2) - నీ కొరకై నేను జీవింతునయ్యా || నీ నామమే||

2) తరతరములలో నీవే ప్రభూ యుగయుగములలో నీవే ప్రభూ (2)

జీవము గల మా దేవాది దేవా (2) - నీ శరణు జొచ్చితి నను గావుమయ్య ||నీ నామమే||

3) భూమండలమును సృజించినావా - జలరాసులను నిర్మించినావా (2)

మహోన్నతుడా మము బ్రోవు దేవా (2) - నీ ఘనత వివరిస్తూనే సాగేదనయ్య ||నీ నామమే||

**పాట – 86**

**పల్లవి:** పైనున్న - ఆకాశమందున క్రిందున్న – భూలోకమందున (2)

లేదు రక్షణ ఏ నామమున - లేదు పాప విమోచన ఆ... ||పైనున్న||

1) అన్ని నామములకు పైన కలదు ఉన్నతంబగు యేసుని నామం (2)

యేసు నామములో శక్తి గలదు (2) - దోషులకు శాశ్వతముక్తి గలదు (2) ||పైనున్న||

2) యేసు నామములో నిత్యజీవం శాశ్వతానంద నిత్య శాంతి (2)

యేసు నామములో పాపశుద్ధి (2) - విశ్వసించినచో సమృద్ధి (2) ||పైనున్న||

3) అలసి సొలసిన వారికి విశ్రమం - జీవము లేని వారికి జీవం (2)

నాశనమునకు పోయేడు వారికి (2) - యేసు నామమే రక్షణ మార్గం (2) ||పైనున్న||

4) యేసు నామము స్మరించగానే - మనసు మారి నూతనమగును (2)

భేదమేమీ లేదెవ్వరికిని (2) - నాధుని స్మరించి తరింప (2) || పైనున్న||

**పాట – 87**

**పల్లవి:** నేనున్న స్థితిలోనే సంతృప్తిని కలిగించు ఏమున్నా లేకున్నా నీ కొరకే బ్రతికించు

కష్టాలు ఎదురైనా - నా యాత్రను సాగించు నష్టాలలోనైనా - స్తుతి చేయుట నేర్పించు(2) ||నేనున్న||

1) లోకములో నీ కొరకు - జ్యోతిగా నన్ను వెలిగించు

ప్రభువు రాకడ వరకు - విడువక నను నడిపించు(2)

కష్టాలు ఎదురైనా - నా యాత్రను సాగించు నష్టాలలోనైనా - స్తుతి చేయుట నేర్పించు || నేనున్న||

2) నా దినముల పరిమాణం - లెక్కించుట నేర్పించు

నా లోపల స్థిర హృదయం - నూతనముగా పుట్టించు(2)

కష్టాలు ఎదురైనా - నా యాత్రను సాగించు నష్టాలలోనైనా - స్తుతి చేయుట నేర్పించు || నేనున్న||

3) సరియగు త్రోవను నడువ - కట్టడలను బోధించు

సమయోచిత జ్ఞానమును - దయచేసి - దీవించు(2)

కష్టాలు ఎదురైనా - నా యాత్రను సాగించు నష్టాలలోనైనా - స్తుతి చేయుట నేర్పించు || నేనున్న||

**పాట – 88**

**పల్లవి:** ఆశీర్వదించుము దేవా - ఆదరణ నీవే ప్రభువా (2)

అనుదినము నీ కృపయే చాలు - అనుక్షణము నీకే మా స్తుతులు (2) ||ఆశీర్వ||

**1)** ఆపత్కాలములో సహాయకుడవు నీవు - అందరిని ప్రేమించే దేవ దేవుడవు నీవు (2)

ఆశ్రయదుర్గము నీవే ఆనంద తైలము నీవే (2)

ఐశ్వర్యము నీవే - మా ఘనతయు నీవే (2) || ఆశీర్వ||

**2)** నీయందు - భయభక్తులు గలవారి యెడల

దయ చూపుచున్నావు - తరతరముల వరకు(2)

నీ యందు భయభక్తులు గలవారి పిల్లలు (2)

నీరుకట్టు తోట వలె - బహుగా ఫలింతురు (2) ||ఆశీర్వ||

**3)** తొట్రిల్లనీయవు -మా పాదములను - నీవే మాకు తోడై మా త్రోవకు వెలుగై (2)

కాపాడుచున్నావు - దేవా కనుపాప వలే మా ప్రభువా(2)

కడవరకు విడువకుము నడిపించుము మమ్ము(2) ||ఆశీర్వ||

**పాట – 89**

**పల్లవి:** ఇమ్మానుయేలు రక్తము - ఇంపైన యూటగు

ఓ పాపి యందు మున్గుము - పాపంబు పోవును

**అ. ప.:** యేసుండు నాకు మారుగా -ఆ సిల్వ జావగా

శ్రీయేసు రక్తమప్పుడుస్రవించె నాకుగా

**1)** ఆ యూట మున్గి దొంగయు -హా శుద్ధుడాయెను

నేనట్టి పాపి నిప్పుడు - నేనందు మున్గితిన్ ||యేసు||

**2)** నీ యొక్క పాపమట్టిదే - నిర్మూల మౌటకు

రక్షించు గొర్రె పిల్ల నీ - రక్తంబే చాలును ||యేసు||

**3)** నా నాదు రక్తమందున - నే నమ్మి యుండినన్

నా దేవుని నిండు ప్రేమ - నే నిందు జూచెదన్ ||యేసు||

**4)** నా ఆయుష్కాల మంతట - నా సంతసంబిదే

నా క్రీస్తుయొక్క రొమ్మునవాగాన మిద్దియే || యేసు||

**పాట – 90**

**పల్లవి:** ఆత్మాస్వరూపియగు - యెహోవా దేవుని ఆత్మతో సత్యముతో - ఆరాధింతుము (2)

పూజ్యనీయుడు - బహు కీర్తనీయుడు పరిశుద్ధుడు - స్తుతికి పాత్రుడు(2) ||ఆత్మా||

**1)** సర్వ సృష్టికి – సొంతవాడాయనే - సర్వజనులకు - తండ్రియు ఆయనే(2)

సకల ఆశీర్వాదములకు - కర్తను సన్నుతించుమో ప్రియ - సంఘమా(2) ||పూజ్యనీయుడు||

**2)** శాశ్వత రాజ్యమునకు - రాజు ఆయనే సర్వ సైన్యములకు - అధిపతి ఆయనే(2)

సాటిలేని నిత్యుడైన – సత్యదేవుని స్తోత్రగీతముల్ పాడుమో - సంఘమా (2) ||పూజ్యనీయుడు||

**3)** దారి తప్పి దూరస్తులమైన - మనలను క్రీస్తునందు సమీపిస్తులనుగా జేసెను (2)

కరుణా సంపన్నుడైన - దేవదేవుని కీర్తించుము కొనియాడుమో - సంఘమా (2) ||పూజ్యనీయుడు||

**పాట – 91**

**పల్లవి:** కీర్తనీయుడా నిన్ను - కీర్తించెదను స్తోత్రార్హుడా నిన్ను – స్తోత్రించెదను (2)

మా పూర్ణ హృదయముతో - మా పూర్ణ ఆత్మతో

మా పూర్ణ వినయముతో - మా పూర్ణ బలముతో ||కీర్తనీయుడ||

**1)** ఐగుప్తు చెరనుండి -బానిస బ్రతుకునుండి

పాలు తేనెలు పొంగు కానానుకు నడిపించి (2)

అన్నాత్రులమైన వేళ - మన్నాను కురిపించి

బండ నుండి మధురజీవ జలదారులనందించి ||కీర్తనీయుడ||

**2)** పగలు మేఘస్తంభమై - రాత్రి అగ్నిస్తంభమై

కానరాని కాలనలో - తొలగిపోని దేవుడవై (2)

మరోమారు దారులన్నీ మధుర ధారలుగా చేసి

నీ నివాసమందు మాకు స్థిరవాసము నేర్పరచిన ||కీర్తనీయుడ||

**పాట – 92**

**పల్లవి:** దేవుని వాక్యము ధ్యానించు - దినదినము దేవుని ప్రార్థించు(2)

ఆయన బాటలో పయనించు (2) ఆయన మాటలు ప్రకటించు ||దేవుని||

**1)** ఉన్నవాడనువాడు నిన్ను నన్ను మరువడు - ఎన్నడు విడువడు యెహోవా దేవుడు(2)

మన పాపములను తొలగించుటకై (2)

తన సుతుడేసుని బలినిచ్చిన ప్రియుడు || దేవుని||

**2)** యెహోవా దయాళుడు స్తుతులర్పించు - యదార్ధమైనట్టి భక్తితో సేవించు (2)

ఆత్మతో సత్యముతో ఆరాధించు(2)

ఆయన ఆజ్ఞలు అనుసరించు ||దేవుని||

**3)** లేఖనాల వెలుగులో లోపాలు సవరించు - లోకమందున్నట్టి అజ్ఞానము తొలగించు (2)

లోకాశలకు నీవు లోబడక జీవించు(2)

లోకమంతా సిలువ వార్తను చాటించు || దేవుని||

**పాట – 93**

**పల్లవి:** ప్రియ యేసు నిర్మించితివి - ప్రియమార నా హృదయం

ముదమార వసియించు నా - హృదయాంతరంగమున

**1)** నీ రక్త ప్రభావమున - నా పాప హృదయమును

పవిత్రపరచుము ప్రభువా - ప్రతి పాపమును కడిగి (2) ||ప్రియ యేసు||

**2)** అ జాగరూకుడ నైతి -నిజాశ్రయమును విడచి

కరుణారసముతో నాకై - కనిపెట్టితివి ప్రభువా (2) ||ప్రియ యేసు||

**3)** వికసించె విశ్వాసంబు - వాక్యంబును చదువగనే

చేరితి నీదు దారి -కోరి నడిపించుము (2) ||ప్రియ యేసు||

**4)** ప్రతి చోట నీ సాక్షిగా - ప్రభువా నేనుండునట్లు

ఆత్మతో బలపరచుము - ఆత్మీయ రూపుండా (2) ||ప్రియ యేసు||

**పాట – 94**

**పల్లవి:** నీ కృప ఉంటె చాలును మా వేదనంతా తీరును (2)

దయచూపుమా యెహోవా మా ఆరాధ్య దేవా (2)

**1)** ఆదాము ఆయుష్షును - అడుగుట లేదు - అంద శౌర్యములపై మోహము లేదు (2)

ఆనంద యాత్రను సాగించుమా (2)

ఆత్మతో నిను కొలిచే మనస్సును యిమ్మా ||నీ కృప||

**2)** సొలొమోను జ్ఞానము కలగనలేదు - సకల సంపదలు కాంక్షించలేదు (2)

సమాధాన జీవితము ప్రసాదించుమా (2)

సదా నిన్ను స్తుతియించె భాగ్యమునిమ్మా ||నీ కృప||

**3)** అబ్రాహాము ఇస్సాకు యాకోబు దేవా - పాలు తేనెల దేశం మాకేలనయ్యా (2)

పరిశుద్ధులతో సహవాసమిమ్ము (2)

ప్రేమతో నీ చెంత చేర్చుకో దేవా ||నీ కృప||

4) హనోకు ఆరోహణం కోరుట లేదు - నింగిని అంటే ఆశలు లేవు (2)

నీతిగా నడిచే బుద్ధిని ఇమ్ము (2)

నిత్యత్వములో స్థిరవాసమిమ్ము ||నీ కృప||

**పాట – 95**

**పల్లవి:** పూర్వకాలమందున ప్రవక్తల ద్వారా ఈ దినముల అంతమందు కుమారుని ద్వారా (2)

మాటలాడిన మన దేవుడు... "2" ఆ కుమారుని వారసునిగా నియమించెన్ (2)

మృతినుండి లేపెను వారసునిగా నియమించెను

ఆయన ద్వారా రాబోవు యుగముల్ నిర్మించెను (2) ||పూర్వకాల||

1) పాపముల విషయములో శుద్ధీకరణం తానే చేసిన ప్రభుయేసును (2)

పరమ దూతల కంటే శ్రేష్ఠమైన స్థితిలో - తన కుడిపార్శ్వమున కూర్చుండ బెట్టెను (2) ||పూర్వకాల||

2) నీవు నా కుమారుడవు నేడు నిన్ను కంటినని ఆయనకు తండ్రినని తెలుపలేదా (2)

దేవదూతలకెప్పుడైనా ఈ మాట చెప్పెనా దావీదు సుతునికై ఇలా పలుకలేదా (2) ||పూర్వకాల||

3) పరలోకమందున్న ప్రభుయేసును భూలోకమునకు తిరిగి పంపినప్పుడు (2)

దేవదూతలందరు నమస్కరింపవలెనని - తన కుమారుని గూర్చి ఇలా చెప్పలేదా (2) ||పూర్వకాల||

**పాట – 96**

**పల్లవి:** దేవుడు మంచివాడు - అందరికీ ఉపకారి (2)

పక్షపాతము లేనివాడు - న్యాయము తప్పని సర్వశక్తుడు (2)

1) నోటి మాటతో సృష్టి చేసిన సర్వశక్తిమంతుడు (2)

తన జ్ఞానముతోనే తన బలముతోనే - సృష్టేచేసిన మంచి వాడు (2) ||దేవుడు||

2) ఆరవ దినమున మంటినుండి నరుని చేసిన గొప్పవాడు (2)

తన పోలికలోనే తన స్వరూపమందే - ప్రథముడిగానే కలుగజేసెన్ (2) ||దేవుడు||

3) అపరాధముచేత పాపముల చేత చచ్చిపడిన మమ్ములన్ (2)

దూరముగానున్నన్ సమీపముగాజేసే - ఉన్నతమైన నీ కృపయే (2) ||దేవుడు||

4) ఎన్నడు వాడని దివ్య వాక్యము మా రక్షణకై ఇచ్చెను (2)

బంగారము కంటె జుంటి తేనె - మిన్నయైనది నీ వాక్యం (2) ||దేవుడు||

**5)** మరణములో నుండి జీవములోనికి మమ్మునడిపెన్ నీ సువార్త యే (2)

సువార్త నమ్ముటకు ఆధారమే ఇచ్చెన్ - క్రీస్తుని తిరిగి లేపితివే (2) ||దేవుడు||

**6)** ఇంతవరకు మాదు యెడల నీవు చేసిన మేలులే (2)

అర్హతలేని నాకు ఇంతగా చేస్తున్న - నాదు తండ్రి ప్రేమామయా (2) ||దేవుడు||

**పాట – 97**

**పల్లవి:** పవిత్రుడును నిర్దోషియు నిష్కల్మషుడు మన ప్రధాన యాజకుడు (2)

పాపులలో చేరని ప్రత్యేకమైనవాడు - ఆకాశమండలముకన్న హెచ్చైనవాడు ||పవిత్రుడును||

**1)** మరణ భయము చేత దాస్యమునకు లోబడినవారిని ఆ.... (2)

విడిపించుటకు సమర్థవంతుడు ఆయన కూడా అబ్రాహాము సంతానమే (2) ||పవిత్రుడును||

**2)** మన బలహీనతలయందు సహానుభవయు లేనివాడు కాడు ఆ...... (2)

మనందరివలే శోధింపబడినను - పాపమే లేని వాడుగానుండెన్ (2) ||పవిత్రుడును||

**3)** దేవుడే స్థాపించిన నిజమైన ఈ గుడారమునకు ఆ... (2)

పరిచారకుడు నమ్మకస్తుడు మెల్కీసెదెకు క్రమమున చేరిన యాజకుడు (2) ||పవిత్రుడును||

**పాట – 98**

**పల్లవి:** యెహోవా యందలి భయభక్తులు గలవారలకు

తన మార్గములే తెలియజేయును

కృతజ్ఞతతో పాడుమా- ఇంతగొప్ప దేవుని కలిగినందునా ||యెహోవా||

**1)** తాను నడుపు మార్గమున నిబ్బరము నుండుమా జాగ్రత్తపడి ధైర్యముగా నుండుమా

నిన్ను విడువను ఎడబాయనని- నీకు తోడై నేనుండెదననిన ||కృతజ్ఞత||

**2)** తాను నడుపు మార్గమున చక్కగా ప్రవర్తించుమా

కుడి ఎడమలవైపున - తొలగిపోక నిలువుమా

దిగులు పడకుము జడియకుమూ- నీకు తోడై నేనుండెదననిన ||కృతజ్ఞత||

**పాట – 99**

**పల్లవి:** మహోన్నతమైన నీ శాశ్వత కృపనూ కొనియాడతరమా నా దేవ (2)

అత్యంత కృపగల నీ నామమునునే వివరింపతరమా నాకిలలో (2) ||మహోన్నత||

**1)** నీదు కృపాసత్యములనూ చూపుటెన్నడు మానలేదు అబ్రాహాముకి

వాగ్దానములిచ్చి వృద్ధాప్యమందున వారసుడినే ఇచ్చిన నీ కృప ||మహోన్నత||

**2)** దావీదు వేరు చిగురుకే - నీదు కృపనెన్నడు దూరపరచనని

దావీదు రాజ్యమునకు ఆ యేసునే ప్రభువుగా నియమించిన నీ కృప ||మహోన్నత||

**3)** పాప అపరాధమువలనన్ చచ్చిపడియున్న మమ్మునందరిన్

జీవ పునరుత్థానముకై - సువార్త వలననే నిరీక్షణను ఇచ్చిన నీ కృప ||మహోన్నతమైన||

**పాట – 100**

**పల్లవి:** ఆరాధించుటకు - కూడి వచ్చితిమి

ఆశీర్వదించుమా - కృపగల మా తండ్రి (2)

**1)** పూర్ణ హృదయముతో - మా పూర్ణ మనసులతో

ప్రార్థన చేసెదము - పాటలు పాడెదము(2)

పూర్ణ వివేకముతో మా పూర్ణ బలముతో (2)

పూజ్యనీయుడవు నిన్నే ప్రణుతించెదమయ్య (2)

**2)** మా పాప జీవితమును - మార్చిన మా దేవా

మంచి మార్గమందు - మమ్ము నడుపుచున్న వాడా (2)

మరువగలమా నీ యెంతో ప్రేమ - మారని మహాదేవా (2)

మోక్షప్రదాతవు నిన్నే మహిమ పరతుమయ్యా (2) ||ఆరాధించుటకు||

**3)** ప్రతి ఆదివార దినము - ప్రభు రాత్రి భోజనమును

ప్రభు ఆజ్ఞను పాటించి - ప్రభు త్యాగము గుర్తెరిగి(2)

ప్రచురింతుము ఇలలో నీ మహా బలాతిశయం(2)

పరిశుద్ధ దేవుడు నిన్నే ప్రస్తుతింతుమయ్య(2) ||ఆరాధించుటకు||

**4)** అపోస్తులుల బోధనే మేము - అనుసరించెదము

ఆత్మతో - సత్యముతో ఆరాధించెదము (2)

అభివృద్ధినొందు కొలది కానుకలు ఇచ్చెదము

అంగీకరించు మా దేవా - మా కృతజ్ఞతా స్తుతులు (2) |||ఆరాధించుటకు||

**పాట – 101**

**పల్లవి:** యవ్వనప్రాయము అతిభయంకరము- యేసుని కలిగితే అది మనోహరము నిజము (2)

**1)** తినుచు త్రాగుచు తిరుగుచునున్న - ఈ యుగమందున్న యువతరమంతా (2)

పాపాన్ని ప్రేమించి లోకాన్ని స్నేహించి - పాడైపోవుచుండే పరికించి చూడ (2) ||యవ్వన||

**2)** స్త్రీ లోనుడై చెడి పోయిన సంసోను - చరితము మనకిల బుద్ధి కలుగుటకే (2)

సొలొమోను సహితం అన్య స్త్రీలను కలిగి

విగ్రహారాధికుడై చెడిపోయే ఆహా ఎంత ఘోరం (2) ||యవ్వన||

**3)** యవ్వనేచ్ఛలకు దూరంగా పారిపొమ్ము యోసేపు వలెనే యువతి యువకా (2)

అతిక్రమములను ఒప్పుకొని విడచిన ఆనందించెదరు నిజము వర్ధిల్లెదరు సుమా (2) ||యవ్వన||

**4)** యుక్తకాలమందు భక్తిహీనులమైన మనకొరకే ప్రభుయేసుని మరణం (2)

యోచించితివా ఆ గొప్ప త్యాగము

ఎటు నీ పయనమిక యువకా/యువతిఏది నీ గమ్యం (2) ||యవ్వన||

**5)** చెడు యోచనలు దుష్టసాంగత్యములు మంచిగా జీవింప అవరోధములు (2)

మేలుకో (యువకా/యువతి) మనస్సు మార్చుకో

మరల రాదీ (వయస్సు/సమయం) నీకు తిరుగు ప్రభువైపు (2) ||యవ్వన||

**పాట - 102**

**పల్లవి:** ఎండమావులే జీవనదులై ఎడారులే పచ్చికబయలై ఉల్లసించెనుగా...

ఇది నీ దయ కాదా మా తండ్రి ఇది నీ కృప కాదా (2) ||ఎండమావులే||

**1)** ఉనికి నశించిన ఇశ్రాయేలును స్థిరపరచితివి బలపరచితివి (2)

వాగ్దానములను నెరవేర్చితివి (2)

నీ కృప వారికి నొసగిన దేవా (2) ||ఇది నీ దయ||

**2)** ఎండిన భూమి సంతోషించెను నీ కృపవలనే అడవి పూసెను (2)

లెబానోను కర్మేలు షారోను వలెను (2)

సొగసును దానికి నొసగిన దేవా (2) ||ఇది నీ దయ||

**3)** అడవిని పోలిన నా హృదయమును నీ కృపా వాక్య తొలకరి వలన (2)

శుద్ధి పరిచియు నూతన పరచి (2)

ఆత్మఫలములు నొసగిన దేవా (2) ||ఇది నీ దయ||